

నోరు లేని మేకల్నే బలి ఇస్తారు.
సింహాల్ని బలివ్వరు, గుర్తించుకోండి.
- డా. బిఆర్ అంబేద్కర్

REGD NO : APTEL 16144

# జనస్వరం

పవర్ అక్షరమే ఆయుధం ✍

www.Janaswaram.com

**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్నీ కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.
మా మెయిల్ ఐడి : janaswaramnews@gmail.com
మొబైల్ నెంబర్ : 9642067900

సంపుటి : 1 | సంచిక : 146 | ఎడిటర్ : నరేష్ సాకే | వార సంచిక : ( 14 - 05 - 2023 ) | పేజీలు : 9


# వైసీపీ ప్రభుత్వాన్ని కూల్చాలి... ప్రజా ప్రభుత్వాన్ని స్థాపించాలి

**న్యూస్ ( జనస్వరం )** : జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మంగళగిరిలో మండల అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను కష్టపడి పని చేస్తే ముఖ్యమంత్రి పదవి అదే వస్తుంది అని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి పదవి వస్తేనే పొత్తులు పెట్టుకోవాలని కొందరు అంటున్నారు.. గత ఎన్నికల్లో 30 నుంచి 40 స్థానాలు గెలిచి ఉంటే ఆ వాదనకు బలం చేకూరేదని చెప్పారు. ముఖ్యమంత్రి పదవి వరించాలి తప్ప వెంపర్లాడను అన్నారు. మా గౌరవానికి భంగం కలగకుండా ఉంటే కలసి ముందుకు వెళ్తామని, వైసీపీ దాష్టికాలను బలంగా ఎదుర్కొంటామని తెలిపారు. ముఖ్యమంత్రి రేసులో నేను లేను అంటే కొందరికి ఆనందంగా ఉంటుందని చెప్పారు. నన్ను ముఖ్యమంత్రిని చేయాలని టీడీపీ, బీజేపీలను అడగనన్నారు. వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అస్తవ్యస్తంగా మార్చేస్తుంటే చూస్తూ ఊరుకోమని.. పొత్తులపై కూర్చుని మాట్లాడుకుంటాం.. అవసరం అయితే ఒప్పిస్తామన్నారు. బీజేపీ జాతీయ అధ్యక్షులు శ్రీ నడ్డా గారితో సమావేశం తర్వాత అదే విషయం వెల్లడించినట్టు తెలిపారు. ముందస్తు ఎన్నికలు వస్తే జూన్ నుంచి ఇక్కడే ఉండి క్షేత్ర స్థాయిలో పర్యటిస్తానన్నారు. గురువారం జనసేన పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ వ్యతిరేక ఓటుని చీలనివ్వం. గత ఎన్నికల్లో జనసేన పార్టీ ఏడు శాతం ఓటు సాధించింది. మాకు బలమున్న నియోజకవర్గాల్లో 30 శాతం కూడా ఓట్లు వచ్చాయి. 2014లో పార్టీ పెట్టిన నెల రోజుల్లో అభ్యర్ధుల కోసం వెతుకులాట ఇష్టం లేకే రాష్ట్ర భవిష్యత్తుని దృష్టిలో ఉంచుకుని టీడీపీ-బీజేపీల కూటమికి మద్దతిచ్చాం.

*** జనసేన బలం రెట్టింపు అయ్యింది**

2019లో 137 స్థానాల్లో పోటీ చేసి పార్టీని పూర్తి స్థాయిలో నిలబెట్టాం. ఇప్పుడు పార్టీ మీద విమర్శలు చేస్తున్న వారు ఎవరూ అప్పుడు నాకు నిలబడలేదు. జనసేనకు సలహాలు ఇద్దామనుకున్న వారు గత ఎన్నికల్లో 30-40 స్థానాలు గెలిపించలేకపోయారు. ముఖ్యమంత్రి పదవి మనం డిమాండ్ చేయాలి అంటే మనం కనీసం 30-40 స్థానాలు గెలిచి ఉండాలి. పెద్దన్న పాత్ర వహించడం అంటే బాధ్యత వహించడం. రాజకీయం అంటే కులానికి సంబంధించిన వ్యవహారం కాదు. రాష్ట్రానికి సంబంధించిన వ్యవహారం. నా వరకు రాష్ట్ర ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకునే మాట్లాడుతాను. రాష్ట్ర భవిష్యత్తుని బలోపేతం చేయడానికే మా ప్రయాణం. ప్రస్తుతం జనసేన పార్టీ బలం పెరిగింది. మాకు పట్టున్న ప్రాంతాల్లో అది 36 శాతం వరకు ఉంది. రాష్ట్రం మొత్తం గత ఎన్నికలతో పోలిస్తే అది రెట్టింపు అయ్యింది. అయినప్పటికీ ఏ పార్టీ నోటి నుంచి నన్ను ముఖ్యమంత్రి చేయాలన్న మాట రాదు. బలం చూపించి పదవి తీసుకోవాలి తప్ప. కండీషన్లు పెడితే పని జరగదు. దానికోసం నేను పాకులాడను కూడా! ఈ వ్యవహారంలో శ్రీ మనోహర్ గారి వ్యాఖ్యలు వక్రీకరించి చెబుతున్నారు. అలాంటి అనుచిత వ్యాఖ్యలు చేసే వారు వాటిని ఉపసంహరించుకోవాలి. వన్ కండీషన్ సేఫ్ గార్డ్ టూ ఆంధ్రప్రదేశ్.. టూ టేక్ బ్యాక్ పవర్ ఫ్రమ్ వైసీపీ.. గివ్ బ్యాక్ పవర్ టూ పీపుల్ త్రూ అలయెన్స్.

*** బలమైన సమూహంతో అసెంబ్లీకి వెళ్లాలన్నదే లక్ష్యం**

నా వరకు అందర్నీ కలుపుకుని వెళ్లిపోతాను. బీజేపీ – కమ్యూనిస్టులు



పరస్పర వ్యతిరేక సిద్ధాంతాలతో ముందుకు వెళ్లే పార్టీలు. పొత్తుల వ్యవహారం ఓ కూటమిగానే ఉంటుంది. వైసీపీ వ్యతిరేక ఓటు చీలనివ్వమన్న మాట ఎన్నికల్లో ప్రభావం చూపగల పార్టీలను దృష్టిలో ఉంచుకుని మాట్లాడాం. పొత్తులు అంత తేలిక కాదు. ఇప్పుడు బీఆర్ఎస్ గా మారిన టీఆర్ఎస్ కూడా పొత్తులతోనే బలపడింది. అందరికీ ఎవరి బలమైన వర్గం వారికి ఉంటుంది. వైసీపీ వ్యతిరేక ఓటు చీలనివ్వననడానికి కారణం కూడా వైసీపీనే. నేను రాజకీయాల్లో అజాత శత్రువుగా ఉండటానికి రాలేదు. నా వరకు నిర్మాణాత్మక రాజకీయాలు ఇష్టం. అల్లర్లు చేయడానికి పార్టీ పెట్టలేదు. అసెంబ్లీలో బలమైన సమూహంతో వెళ్లాలన్న ఉద్దేశంతోనే రాజకీయ పార్టీ పెట్టాం. ( మిగతా 3 లో )

## నష్టపోయిన ప్రతి గింజకు పరిహారం వచ్చే వరకు పోరాడుతాం



న్యూస్ ( జనస్వరం ) : "రైతులు పండించిన ధాన్యం కొనాలి అంటే జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారు రావాలా.. పవన్ కళ్యాణ్ గారు వస్తేనే ధాన్యం కొంటామంటే ఆయన మాత్రం ఎన్ని ఊర్లు తిరగాలి? ఎన్ని రోజులు తిరగాలి? ఇళ్లలో ఆడవారి పుస్తెలు తాకట్టు పెట్టి పంటలు పండించాం" అని రైతులు కన్నీటి పర్యంతమయ్యారు. తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రి రూరల్ నియోజకవర్గం కడియం ఆవ ప్రాంతం రైతులు తమ గోడును జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారి ముందు వెళ్లబోసుకున్నారు. అకాల వర్షాలతో పంటలు దెబ్బ తిన్న ప్రాంతాలలో పవన్ కళ్యాణ్ గారు బుధవారం పర్యటన చేపట్టారు. రైతుల వద్దకు వెళ్లి గుట్టలుగా పోసి ఉన్న తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. అదే ప్రాంతంలో శ్రీ పవన్ కళ్యాణ్ గారి పర్యటన నేపథ్యంలో హడావిడిగా కొనుగోలు చేసి లారీల్లో లోడ్ చేసి ఉంచిన ధాన్యాన్ని రైతులు చూపించారు. మొలకలు వచ్చేసిన ధాన్యాన్ని పరిశీలించి, రైతులతో ముఖాముఖి మాట్లాడారు. వారి కష్టాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు తమ కష్టాలు తెలియచేస్తూ "పంట నష్టం వాటిల్లితే అధికారుల నుంచి కనీసం పలకరింపు లేదు.. రైతు ప్రభుత్వం అని చెప్పుకొనే వైసీపీ పాలకులు ఎక్కడ ఉన్నారు.. రైతుకు ఎక్కడ కష్టం వస్తే అక్కడ మేముంటామని చెప్పారు.. ఇప్పుడు అకాల వర్షాలకు పంట నష్టపోతే పట్టించుకున్న దిక్కు లేదు. ముఖ్యమంత్రి గారు రూ. 3 వేల కోట్ల ధరల స్థిరీకరణ నిధి ప్రకటించారు. ఆ నిధి ఏమయ్యిందో ప్రభుత్వంలో ఉన్న వారికే తెలియాలి. వర్షాలు, వరదలు వచ్చి రైతులు కష్టాల్లో ఉంటే ఆ డబ్బు ఎక్కడ దాచుకున్నారు? ఎకరాకి రూ. 30 వేల నుంచి రూ. 40 వేలు ఖర్చు అయ్యింది. అకాల వర్షాలకు ఎకరాకి 20 బస్తాలు పైనే నష్టపోయాం. ధాన్యం నల్లపాయ వచ్చేసింది. మాకు వ్యవసాయం తప్ప మరో పని చేతకాదు. మద్దతు ధర రూ.1530 ఉంటే మిల్లర్ల ద్వారా కొనుగోలు చేస్తూ తరుగు పేరిట బస్తాకి రూ. 200 వరకు కోత పెడుతున్నారు. ఆ ఖర్చులు ఈ ఖర్చులు రైతుల నెత్తినే వేస్తున్నారు. బస్తాకి రూ. 1200 నుంచి రూ. 1300 మాత్రమే వస్తోంది. మొలక వచ్చిన ధాన్యం, తడిసిన ధాన్యాన్ని అస్సలు కొనడం లేదు. రైతు పండించిన ధాన్యాన్ని మాత్రమే కొనమని అడుగుతున్నాం. మొదట 33 బస్తాలు కొంటామన్నారు. రైతులంతా ధర్నా చేస్తే ఇప్పుడు కొంత పెంచారు. ( మిగతా 3 లో )

## ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా ఈ అణచివేత చర్యలను ఖండిస్తున్నాం.



న్యూస్ ( జనస్వరం ) : నిరసన గళాలు అణచి వేసేస్తాం... కాళ్ళ కింద పడేసి తొక్కుతాం అంటే అది నియంతృత్వమే. బీజేపీ ఓబీసీ మోర్చా ఏపీ ఉపాధ్యక్షులు శ్రీ మొగరాల సురేష్ గారి పట్ల కావలిలో పోలీస్ అధికారి వ్యవహరించిన తీరు పాలకుల మనస్తత్వానికి అద్దంపడుతోంది. ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా ఈ అణచివేత చర్యలను ఖండిస్తున్నాం. వైసీపీ ప్రభుత్వ అవినీతిపై శ్రీ సురేష్ గారు చేస్తున్న నిరసనకు అండగా ఉంటామని పవన్ కళ్యాణ్ గారు ట్విట్టర్ వేదిక మీద పంచుకున్నారు.

# ఎడిటోరియల్

# స్త్రీ శక్తి



మన భారతదేశంలో స్త్రీలు శక్తి స్వరూపిణులుగా భావిస్తారు. దేశాభివృద్ధికి స్త్రీలు ప్రత్యక్ష్యంగా, పరోక్షంగా నిలబడుతున్నారు. మనదేశంలో ముఖ్యంగా స్త్రీలు సాధిస్తున్న విజయాలు కోకొల్లలు. యువతను సక్రమ మార్గంలో నడిపించాలన్నా, విద్యాబుద్ధులు నేర్పాలన్నా స్త్రీ పాత్ర ప్రధానమైనది. నేటి సమాజంలో ప్రతి రంగంలో స్త్రీలు ఉన్నత పదవులు అధిరోహిస్తున్నారు. చదువుల్లో ఉత్తీర్ణత స్త్రీలదే పై చేయి. విధి నిర్వహణలో ఎంతో ధైర్య సాహసాలు చూపుతున్నారు. అంగన్వాడీ నుంచి అంతరిక్షం వరకూ అన్నిచోట్ల ఎంతో సహనంతో పనిలో నాణ్యత, చాకచక్యం కనబరుస్తున్నారు. దేశవిదేశాల్లో ఉన్నత చదువులు చదివి, అక్కడ ఉద్యోగాలు చేస్తూ, కొందరు వారి చదువును మనదేశానికే ఉపయోగిస్తూ స్వదేశంలో స్థిరపడ్డారు. అన్నింటిలో ముందుకు పోతున్న స్త్రీలు, సమాజంలో పెరిగే చెడు వ్యసనాలకు బానిసలవుతున్నారు. మత్తు పదార్థాలకు, స్వార్థపూరిత వ్యామోహాలకు ఆకర్షితులు అవుతున్నారు. స్వేచ్ఛ కోసం కొందరు జీవనం సాగిస్తుంటే, స్వేచ్ఛను దుర్వినియోగం చేసుకుంటున్నారు. స్త్రీ లు తమ శక్తిని తెలుసుకుని, తమ శక్తితో దేశాన్ని, కుటుంబాన్ని, సంస్థలను ఉత్తమ స్థాయిలో నిలబెట్టవచ్చు. ఆడది అబల కాదు సబల అని నిరూపిస్తూనే వుండాలి.

ఇంటిలో స్త్రీ పాత్ర : స్త్రీ ఇంటిలో ఆదిపరాశక్తి లాగా అందరికీ అన్నీ విధాలుగా సహాయపడాలి. అందరికీ భాధ్యతలు నేర్పించాలి. క్రమశిక్షణ, సాంప్రదాయం, సంస్కారం నేర్పాలి. ఇంటిలో వున్న ఆడవాళ్ళు వంటిల్లు మాత్రమే ప్రపంచం కాదు, ఇంటి పనులు చెయ్యటం మాత్రమే బాధ్యత కాదు. ఇంటిలో వాళ్ళకి బాధ్యతగా వుండటం కూడా నేర్పాలి. స్త్రీలు ఇంటిలో వారి ఆరోగ్యం చూసుకోవడం కాదు, తమ ఆరోగ్యాన్ని శ్రద్ధ వహించాలి.

” ఇల్లాలే ఇంటికి దీపం.
ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు. “

ఖాళీ సమయాల్లో చేతి వృత్తులు, కుట్టులు నేర్చుకుంటే, ఉపాధి కోసం కాకపోయినా, ఆపద వస్తే అవే ఆధారం అవుతాయి. చదువుకున్న గృహిణులు పుస్తకాలు చదువుతూ వుండాలి. మంచి విషయాలు, జ్ఞానాన్ని ఇచ్చే వీడియోలు చూస్తూ, వాటిల్లోని విషయాలను కుటుంబంతో పంచుకుంటూ, వాళ్ళు చెప్పే విషయాలు తెలుసుకుంటూ, ప్రపంచాన్ని ఇంటిలోనే తెలుసుకునే వాతావరణాన్ని సృష్టించుకోవాలి. ఇంటి ఇల్లాలు, దేశానికి రైతు ఎంతో ముఖ్యమైన పాత్రలు. దేశానికి రైతు రాజు అయితే, ఇంటికి ఇల్లాలే రైతు. ఇంటిలో వుండే గృహిణులు ధాన్యం పడించిన రైతు లాంటివారు. ధాన్యం లేనిదే రోజు గడవదు. ఇంటిలో స్త్రీ భాధ్యతగా వుంటే, ఆ ఇల్లు ధాన్యాగారమే.

ఉద్యోగం/వ్యాపారం చేసే గృహిణి / స్త్రీ పాత్ర : ఉద్యోగం, వ్యాపారం చేసే స్త్రీలు అపరకాళీలుగా, ధైర్యంతో, సాహసంతో, సహనంతో, ఏ పరిస్థితులైనా ఎదుర్కునే శక్తిని గుండెల్లో నింపుకుని, సమాజం ముందు దృఢంగా నిలబడాలి. గృహిణులు ధాన్యం పండించే రైతు లాంటివారు. బయట ఉద్యోగం, వ్యాపారం చేసే ఇల్లాలు నిత్యావసరపు వస్తువులు, కూరగాయలు పండించే రైతు వంటివారు. ధాన్యం ఎంత అవసరమో, నిత్యావసర వస్తువులు, కూరగాయలు అంతే అవసరం. ఉద్యోగం, వ్యాపారం చేసే స్త్రీల పాత్ర కూడా సమాజంలో కీలకపాత్ర పోషిస్తున్నారు. అందరూ ముఖ్యమే. అందరి పాత్ర ముఖ్యమైనవే. అటువంటి బాధ్యత వున్నవారు, ఆత్మస్థైర్యంతో పాటు, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. ఆరోగ్యానికి మించిన ఆర్థిక సంపద లేదు. ఆర్థికంగా నిలబడాలి. ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. మనోధైర్యానికి ఖచ్చితంగా ధ్యానం, యోగా, వ్యాయామంలో ఒకటైన మీ దినచర్యలో భాగం చేసుకోవాలి. ఉద్యోగానికి సంబంధించి, వ్యాపారానికి సంబంధించి జ్ఞానాన్ని, మెళుకువలు నేర్చుకోవాలి. ఉద్యోగంలో, వ్యాపారంలో నైపుణ్యత, క్రమ శిక్షణతో మెలగాలి. ఎక్కడ వున్నా మర్యాద అందుకునేలాగా స్త్రీలు వ్యవహరించాలి. వృత్తిలో ఎందులోనూ తక్కువ కాదు అన్నట్టు నిరూపించుకోవాలి. విలువలతో కూడిన నడవడిక సంస్థకు, కుటుంబానికి, దేశానికి గౌరవం తెస్తాయి. చదువుకునే అమ్మాయిలు, ఆర్థిక స్వాతంత్రం వచ్చి, కొన్ని దుష్ప్రభావాలకు, వ్యసనాలకు, లోనవుతున్నారు. స్వేచ్ఛను దుర్వినియోగం చేసుకుంటున్నారు. చదువుకునే అమ్మాయిలు ఇంటిలో అందరితో కలిసి ప్రేమ ఆప్యాయతతో మెలగాలి. క్రమశిక్షణ, సంస్కారాలతో చదివిన చదువు రేపు నలుగురిలో ఉన్నతంగా నిలబెడుతుంది. ఇంటిలో బాధ్యతగా వుండటం, చదువులో చక్కని ప్రతిభ కనబరచడం బంధువులు సన్నిహితులతో కలివిడిగా మెలగడం చెయ్యాలి. ఆర్థిక స్తోమత కలిగిన స్త్రీలు, అమ్మాయిలు తమ బాధ్యతగా కొందరి చదువులకు సహాయం చేస్తే, ఇంకొందరిని ఆర్థికంగా నిలబెట్టినవారు అవుతారు. పెళ్లికాని యువతులు తమ అందాలను హరించే మోసపూరిత అబ్బాయిల వలలో పడకుండా, మిమ్మల్ని మీరు దృఢంగా, పవిత్రంగా వుంచుకోవాలని గట్టి నిర్ణయాలు తీసుకోవాలి. స్వేచ్ఛ ఇద్దరికీ సమానమే అయినా, దానికి ఫలితం మాత్రం అనుభవించాల్సింది స్త్రీలే కాబట్టి, స్వీయ నియంత్రణ ఎప్పటికీ స్త్రీలకు కావాలి. అదే రక్షణ.

సామాజిక మాధ్యమంలో స్త్రీ పాత్ర : నేటి పరుగులు తీస్తున్న ప్రపంచంలో సామాజిక మాధ్యమాలు ముఖ్యపాత్ర పోషిస్తున్నాయి. అందులో చిన్నా, పెద్దా, తేడా లేదు. ఆడ, మగ భేదము లేదు. అందరూ వాడుతున్నారు. భారతదేశంలో స్త్రీలు అంటే పూజనీయులు. కానీ, నేటి మాధ్యమాలలో స్త్రీలను వారు వ్యాఖ్యానించే పదజాలం చూస్తే చాలా భాధకరంగా, అనైతికంగా వుంటున్నాయి. ఒకరు అసభ్య పదజాలం ఉపయోగిస్తే, నివారించటం రావాలి. స్త్రీలకు ఇక్కడ ఖచ్చితంగా సహనం, సభ్యత, సంస్కారం కాస్త ఎక్కువే వుండాలి. మృగాళ్ళను ఎదిరించాలంటే... ఒక విషయాన్ని అభిప్రాయాన్ని ఎవరైనా వ్యక్తపరచవచ్చు, కానీ, దానిని వాడే పదజాలమే మన వ్యక్తిత్వాన్ని చూపిస్తుంది. “ వాగ్భూషణం భూషణం ”
సామాజిక మాధ్యమాల్లో మంచి విషయాలను తెలుసుకోవడం. మంచి విషయాలను పంచడం. మాధ్యమాలను మంచి పద్ధతిలో ఉపయోగించుకోవడం, అందరికీ ఉపయోగపడే సమాచారం పంచడం, మంచి జ్ఞానం పంచుకుంటూ, ఇలాంటి మాధ్యమాలను ఎంతో సక్రమంగా ఉపయోగించవచ్చు. మనం ఎక్కడ వున్నాం అనేది కాదు. ఏం చేస్తున్నామో అదే మనం అని ఖచ్చితంగా తెలుసుకోవాలి. స్త్రీగా పుట్టినందుకు సంతోషించు, ఒకరితో సంస్కారముగా ప్రవర్తిస్తున్నందుకు గర్వించు.

స్త్రీ అమ్మ పాత్రలో : అమ్మ కుటుంబంలో అత్యుత్తమ పాత్ర. అందరినీ ఒక బంధంగా కలిపి వుంచుతుంది. పిల్లలు అందరికన్నా ఎక్కువ దగ్గరగా, తనదిగా అనుకునే మనిషి ముందు అమ్మ తరువాతే మిగిలినవారు.అలాంటి బంధాన్ని, చిన్నప్పటి నుంచి అమ్మగా పిల్లలను పెంచే విధానమే, పిల్లలు పెరిగి ఒక వ్యక్తిత్వాన్ని అలవరుచుకుంటారు. పిల్లలు పెంపకంలో అమ్మ పాత్ర స్త్రీ జీవితంలో అత్యుత్తమైనది, అమూల్యమైనది. ఆడపిల్లల పెంపకంలో బయట ప్రపంచాన్ని ఎలా ఎదుర్కోవాలి. ధైర్యంగా, ఆత్మాభిమానంతో, సఖ్యతగా వుండటం నేర్పాలి. మగపిల్లలకు ఇంటిలో, బయట స్త్రీలతో ఎలా ప్రవర్తించాలి, ఎంత మర్యాదగా వ్యవహరించాలి, స్త్రీని వేరే దృష్టితో చూడకూడదు అనే ఆలోచనలు నింపాలి. ఒక పిల్ల, ఇద్దరు, ముగ్గురు, ఎంతమంది పిల్లలని పెంచినా, వారు వంశాన్ని నిలబడటానికి, మనకుటుంబంతో సఖ్యత వుండటం మాత్రమే కాదు. సమాజంలో పౌరులుగా, సమాజ అభివృద్ధిలో భాగంగా వుండాలి అనే ఆలోచనలతో పెంచాలి. రేపటి పౌరుల్లాగా పెంచాలి. స్త్రీ అయినా అమ్మ కుటుంబంలో ఒక పవర్ గ్రిడ్ లాగా వుండాలి. అందరిలో ఉత్సాహాన్ని, వెలుగులను పెంచే విధంగా వుండాలి.

“ నువ్వు ఒకరిని పుట్టించ గలవు. ఒకరిని తీర్చిదిద్దగలవు. నీలో శక్తిని ఎందరికైనా, పంచగలవు. అందరికీ నీవే దిక్సూచీ, మార్గదర్శిగా నిలబడగలవు. ”

స్త్రీ సమాజంలో పోషించాల్సిన పాత్ర : స్త్రీకి స్వతహాగా సహన, కరుణ, దయ, ప్రేమ, మెండుగా వుంటాయి. కానీ, నేటి సమాజంలో కొంతశాతం అసహనం, చంచలత్వం, కుటిలబుద్ధి స్త్రీ మనసులో వ్యాపిస్తున్నాయి. వాటిని నివారించుకోవడానికి, నిర్మూలించుకోవటానికి మనసును అధీనంలో వుంచుకోవటానికి స్త్రీలు అహంకారంతో కాకుండా, ఆలోచించి తీసుకోవాలి. ఆర్థికంగా బలంగా వున్నప్పుడే ఆలోచనలు పలువిధాలుగా పోతుంది. అలా మనసు పక్కదారి పట్టకుండా, కొందరికి ఆర్థికంగా ఆదుకోవటం, మంచి విషయాలు, జ్ఞానాన్ని పెంచుకుని, నలుగురికి పంచటం, నలుగురితో మెలగడం, చుట్టూ వున్నవారితో సఖ్యతగా, వారి బాగోగులు చూడటం అలాంటివి చెయ్యాలి.

చట్టసభల్లో స్త్రీ పాత్ర : స్త్రీలు చట్టసభల్లో ఎంత ఎక్కువ శాతం వుంటే, అంత ఎక్కువ అభివృద్ధి జరుగుతుంది. స్త్రీ తన సహజమైన గుణాలు ప్రేమ, వాత్సల్యం, నిస్వార్థం, సహనం, కార్యనిర్వహణ, చిత్తశుద్ధి, క్రమశిక్షణను వదిలి పెట్టకుండా వుండాలి. స్త్రీల వల్ల రాజ్యాలు కూలిపోయాయి. స్త్రీలు రాజ్యాలు ఏలారు. స్త్రీలకు వున్న గొప్ప శక్తి, వారు అనుకున్నది జరిగేలాగా చేస్తారు. అటువంటి గొప్ప శక్తివంతులు దేశాభివృద్ధి జరగాలని పదవి కాంక్ష లేకుండా, సేవాభావంతో, బాధ్యతలను నిర్వర్తిస్తే, దేశం బాగుపడటం ఖాయం. ఎక్కడ స్త్రీలు గౌరవించబడతారో, అక్కడ దేవతలు ప్రత్యక్షమవుతారు. స్త్రీ శక్తి, ఒక మహోన్నతమైన శక్తి. సమాజాన్ని, యువతను మేలుకొలిపే శక్తి స్త్రీలో వుంది.

స్త్రీగా నీ పాత్ర విలువ తెలుసుకో : స్త్రీ గా తక్కువని ఎవరు అన్నా, ఒప్పుకోకు. నిన్ను నువ్వు తక్కువ అనుకోకు. ఒకరికి నువ్వు బానిస కాదు. ఒకరిని బానిసగా చూడకు. అమ్మతనాన్ని నింపుకుని, ఆదర్శంగా అందరి ముందూ నిలబడాలి. ఒకటి గుర్తుపెట్టుకో పరిస్థితులు నిన్ను కట్టి పడెయ్యవు, నువ్వే పరిస్థితులకు కట్టుబడిపోతున్నావు. కలలు కనే స్వేచ్ఛ నీకు వుంది. వాటిని తీర్చుకోవాల్సిన బాధ్యత నీదే. కష్టాన్ని ఇష్టంగా చేసుకోవాలి. కలలను సాకారం చేసుకోవాలి. స్త్రీ శక్తి అనంత విశ్వంలో నిండిపోయిన శక్తితో సమానం.

నారీ శిరోమణులారా ! మేలుకోండి.!
మీలోని అనంతశక్తిని దేశాభివృద్ధికి ధారపోయ్యండి. మీ ఆదర్శాలను, ఆశయాలను, నెరవేర్చుకోండి. దశ దిశల స్త్రీ శక్తిని వ్యాప్తి చెయ్యండి.
మీ ఆయుధం, మీ శక్తి.......స్వస్తి.!

#Written BY
రాధికా బడేటి
ట్విట్టర్ ఐడి : @BTelugammayi

( మొదటి పేజీ తరువాయి )

*** ప్రతి గింజా కొనే వరకు రైతులకు అండ**

కొద్ది రోజులుగా అకాల వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని పరామర్శించేందుకు తూర్పు గోదావరి జిల్లా పర్యటన పెట్టుకున్నాం. కొన్ని నియోజకవర్గాల్లో క్షేత్ర స్థాయిలో పర్యటించాం. ఐదు నియోజకవర్గాల రైతులతో నేరుగా మాట్లాడాం. ప్రకృతి వైపరీత్యాలకు ప్రభుత్వాన్ని దూషించడం మా లక్ష్యం కాదు. పాలకులు ఎంత త్రికరణ శుద్ధిగా ఉన్నారన్నదే మా ప్రశ్న. రాష్ట్రంలో వ్యవసాయానికి సంబంధించిన శాఖలు పని చేయడం లేదు. వారు రైతుల సాదకబాధకాలు తెలుసుకోవడం లేదు. దళారీ వ్యవస్థ వల్ల రైతాంగానికి నష్టం కలుగుతోంది. అర్ధం పర్ధం లేని మాటలు చెప్పి రైతు కష్టంలో కోత విధిస్తున్నారు. పంట వచ్చే సమయానికి దూరంగా ఉన్న మిల్లర్లకు అమ్ముకోవాల్సి వస్తోంది. ఎడ్ల బండ్లలో పంట తీసుకు వెళ్తే బస్తాలు తీసుకోవడం లేదు. అకాల వర్షాలు వచ్చిన ప్రతిసారీ రైతులు నష్టపోతున్నారు. వ్యవసాయ శాఖ, మంత్రులు, ఎమ్మెల్యేలు సిద్ధంగా ఉండకపోవడం వల్లే సమస్య వచ్చింది. పది రోజుల నుంచి బస్తాలు అడుగుతుంటే ఇవ్వలేదు. రాత్రికి రాత్రి మేము వస్తున్నామనగానే గోనె సంచులు ఇచ్చారు. రైతులు ఒకటే చెబుతున్నారు. వైసీపీ ప్రభుత్వం మమ్మల్ని దోచేస్తున్నారు.. జలగల్లా పట్టి పీడిస్తుందన్నదే అతి పెద్ద ఫిర్యాదు. మంత్రులు సహాయం చేయకపోగా అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారు. అదే బాధ కలిగించింది. రైతులు సమస్యలపై వినతి పత్రాలు ఇద్దామంటే కేసులు పెట్టి స్టేషన్ బెయిల్స్ ఇచ్చి పంపుతున్నారు. పావలా వడ్డీకి రూ.25వేలు రుణం ఇస్తే మేము ఎవరినీ అడగమని రైతులు వాపోతున్నారు. వ్యవసాయం పనులు వచ్చినప్పుడే ఉపాధి హామీ పనులు చేయిస్తున్నారు. మురుగు కాలువల వ్యవస్థని నిర్వీర్యం చేశారు. వ్యవసాయ శాఖ అసలు పని చేయడం లేదు. మా పర్యటన అన్న తర్వాత తొలకరి పంట డబ్బు వేశారు. ఆరు నెలలుగా ఆ డబ్బు వైసీపీ పథకాలకు వాడుకుంటున్నారు. ఒక్క ముక్కలో చెప్పాలంటే రైస్ బౌల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ గా పేరున్న ఉభయ గోదావరి జిల్లాలను వైసీపీ ప్రభుత్వం ఎండగట్టేసింది. పార్టీ తరఫున రైతులకు ఒకటే మాట ఇచ్చాం. పండించిన ప్రతి గింజా కొనుగోలు చేసే వరకు జనసేన పార్టీ రైతులకు అండగా నిలబడుతుంది. అందుకోసం ఒక ప్రణాళిక సిద్ధం చేస్తున్నాం. వైసీపీ పంచాయితీ రాజ్ వ్యవస్థను చంపేసింది. కేరళ తరహా పంచాయితీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేయాలి. సర్పంచులతో సమావేశం సందర్భంగా అందుకు సంబంధించిన ప్రణాళికలు ప్రకటిస్తామ"న్నారు.

( మొదటి పేజీ తరువాయి )

రబీ పంట కాలంలో చేతికి వస్తున్న పంట చూసుకొని ఆనందపడ్డ రైతుల వెన్ను విరిచాయి అకాల వర్షాలు. తడిసిపోయిన ధాన్యం మొలకలు వస్తున్నా పట్టించుకోని వైసీపీ ప్రభుత్వ తీరు రైతులను మరింత కుంగదీసింది. అన్నదాత కళ్ళలో కనిపిస్తున్న వేదన జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారిని కదిలించింది. బుధవారం మధ్యాహ్నం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో అకాల వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని పరామర్శించారు. రాజమండ్రి విమానాశ్రయంలో బయలుదేరి కడియం సమీపంలోని ఆవ భూముల ప్రాంతానికి చేరుకున్నారు. ఆ ప్రాంతంలో దెబ్బ తిన్న వరి పంటను పరిశీలించారు. రైతులు మొలకలు వచ్చిన ధాన్యాన్ని పవన్ కళ్యాణ్ గారికి చూపించారు. కొత్తపేట నియోజకవర్గంలోని అవిడి గ్రామంలో కళ్ళాల మీద ధాన్యం రాశులను, మొలకలు వస్తున్న పరిస్థితిని చూశారు. పి.గన్నవరం నియోజకవర్గంలోని రాజులపాలెం చేరుకున్నా – భారీగా తరలివచ్చిన పార్టీ కార్యకర్తల తాకిడితో రైతులను పలకరించడం సాధ్యం కాలేదు. ఆరుగాలం శ్రమించినా ప్రకృతి విపత్తుతో పంటలు దెబ్బ తింటే ప్రభుత్వం వైపు నుంచి ధైర్యం చెప్పి ఆదుకోకపోవడంపై రైతుల్లో ఆగ్రహం వ్యక్తమైంది. వరికి దక్కాల్సిన మద్దతు ధర విషయంలోను, కొనుగోలులోను మెలికలు పెట్టడం, మిలర్లు చేస్తున్న మాయాజాలాన్ని తెలియచేసి బాధను వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించలేదన్నారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారి పర్యటన విషయం తెలియగానే అధికారులు కదిలి హడావిడిగా కొనుగోలు చేయడం మొదలుపెట్టారని, కోనసీమలో అర్ధరాత్రి వేళ కూడా పంటను తీసుకువెళ్లారని, శ్రీ పవన్ కళ్యాణ్ గారి రాకతో తమ పంటకు మోక్షం వచ్చిందని ఆనందాన్ని వెల్లడించారు.

*** తీసుకున్న ధాన్యానికి డబ్బులు ఎప్పుడొస్తాయో తెలీదు**

రైతులు పండించిన ధాన్యం మొత్తం కొనాలి. కొంతే కొంటామంటే ఎలా? మీరు(పవన్ కళ్యాణ్ గారు) వస్తున్నారని ఇప్పుడు హడావిడిగా ధాన్యం తోలేస్తున్నారు. తోలిన ధాన్యానికి అక్కడికి వెళ్లాక వంకలు పెడుతున్నారు. దానికీ డబ్బులు ఎప్పటికి వస్తాయో తెలియదు. రైతు భరోసా కేంద్రాలకు చెందిన వాళ్లు, స్థానిక నాయకులు వచ్చి ఒక వంతు ధాన్యం వెళ్లిపోయింది.. మూడొంతుల ధాన్యం వెళ్లిపోయిందని చెబుతున్నారు. ధాన్యం ఇంకా చాలా వరకు కళ్లాల్లోనే ఉంది. మీకు చూపాలనే లోడు చేసిన లారీలు అడ్డుకున్నాం. చివరికి కాలువల్లో పూడిక మేమే తీసుకుంటున్నాం. మరమ్మతులు మేమే చేసుకుంటున్నాం. ఆవలో ఖరీఫ్ మొత్తం నీళ్లలోనే మునిగి ఉంటుంది. రబీ ఒక్కటే మిగిలేది. ఇప్పుడు అకాల వర్షాలకు అదీ పోయింది" అని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల కష్టాలు ఓపికగా ఆలకించిన శ్రీ పవన్ కళ్యాణ్ గారు పండించిన ప్రతి గింజ కొనుగోలు చేసే వరకు జనసేన పార్టీ రైతుల పక్షాన పోరాటం చేస్తుందని భరోసా ఇచ్చారు. పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ గారు, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నెల్లూరు జనసేన నాయకుడు కేతంరెడ్డి వినోద్ పై దుండగుల దాడిని తీవ్రంగా ఖండించిన నాగబాబు

న్యూస్ ( జనస్వరం ) |: నెల్లూరు జనసేన నాయకుడు కేతంరెడ్డి వినోద్ పై దుండగుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానని జనసేన పిఏసి సభ్యులు, ప్రధాన కార్యదర్శి నాగబాబు అన్నారు. ఇటువంటి దాడులు ఈ మధ్య కాలంలో జనసేన నాయకుల మీద ఎక్కువగా జరుగుతున్నాయి. దీనికీ కారణం జన సైనికులు ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపటమే ! అని అన్నారు. పోలీసు వారు వినోద్ మీద దాడి చేసిన దుండగులను అరెస్ట్ చేసి వాళ్ల మీద చట్టపరమైన చర్యలు వెంటనే తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాను. కేతం రెడ్డి వినోద్ కు జనసేన పార్టీ అండగా నిలుస్తుంది.







## నారీస్వరం

## ప్రజాస్వామ్యం - యువత - రాజకీయాలు




ప్రజాస్వామిక వ్యవస్థలో రాజకీయ పార్టీలు ప్రముఖ పాత్ర పోషిస్తుంటాయి. ఒక్కో రాజకీయ పార్టీకి కొన్ని సిద్ధాంతాలు ఉంటాయి. ఏ రాజకీయ పార్టీ అయినా ప్రజల సంక్షేమానికి, రాష్ట్ర అభివృద్ధి కొరకు తమ జెండా, అజెండాలతో ఎన్నికల బరిలో నిలబడి గెలిచి రాష్ట్రాభివృద్ధికి రథసారధులుగా ప్రగతి పథంలో నడిపించే వారధులుగా ఉండాలి. కానీ నేటి రాజకీయాల్లో అవే కొదువ. వారసత్వ రాజకీయాలు, ప్రలోభ రాజకీయాలకు ధీటుగా సామాన్యులు రాజకీయాలు చేసేలా కొత్త శకానికి నాంది పలికింది 'జనసేన పార్టీ'. రాజకీయ పార్టీ మనుగడ సాగించాలంటే ప్రజల ఆదరణతో పాటు చిత్త శుద్ధితో పార్టీ అభివృద్ధికి పాటుపడే పార్టీ కార్యకర్తలు ఉండటం ముఖ్యం. జనసేన పార్టీకి ముఖ్య బలం నిస్వార్ధ కార్యకర్తలు ఉండటం. సాధారణంగా రాజకీయాల్లో పేరు ప్రఖ్యాతులు, అర్ధ బలం, అంగ బలం ఉన్నవాళ్లే అధికం. జనసేన విషయానికి వస్తే పార్టీ అధినేత, సినీ రంగాన పేరున్న కథానాయకుడు అవడం ఇతర ఏ రాజకీయ పార్టీకి లేని అదనపు అర్హత కోట్ల మందికి అభిమాన పాత్రుడు అవడం ఒక విధంగా ప్లస్ ఒక విధంగా మైనస్. చాలా మంది నేటికి రాజకీయాన్ని వేరుగా, అభిమానాన్ని వేరుగా చూడకపోవటం ఒకింత బాధ కలిగించే విషయం. సినిమా రంగానికి చెందిన ప్రముఖ కథానాయకుడిగా ఆయన మీద అపారమైన ప్రేమను చూపించగలిగే అభిమానం పదిలం. కానీ ఆయనకు వ్యవస్థల పట్ల ఉన్న సామాజిక స్పృహ, ఆలోచనలు, ఆశయాలు వీటిని గుర్తించలేని గుడ్డితనం మీద దురభిమానాల పొరలు కమ్ముకొని ఉన్నాయి.

పార్టీ ఆవిర్భావం నుండి ఏ కార్యక్రమం తలపెట్టినా అది జనం కోసం, సమస్యల కోసం పోరాటమే. ఎన్నికల్లో ఓడినా ఎన్నో అవరోధాలను ఎదుర్కొంటూ జనం గుండెల్లో స్థానం ఏర్పరుచుకోవటం అంత సులువు కాలేదు. ఒక్కో ఇటుక పేర్చి ఇల్లు కట్టుకున్నట్లు ఒక్కో పోరాటం ఒక్కో సమస్యను జనం దృష్టితో చూసి అదే దృక్పథంతో పోరాడుతుంది అనే నమ్మకం మెల్లిగా సాధించింది. స్థానం లేదు అనుకొనే స్థితి నుంచి స్థిరంగా నిలకడగా జనం గుండెల్లో స్థానం ఏర్పరుచుకుంది. ఉడుకు నెత్తురు పారే యువత ఉక్కు సంకల్పంలా తోడయ్యారు. జనానికి కష్టం వస్తే జనసేవ అంటూ సాయం చేశారు. అధినేత నడుస్తున్న దారిని విశాలం చేస్తూ నడక సాగిస్తున్నారు. సమస్యలపై ప్రశ్నిస్తున్నారు పోరాటం చేస్తున్నారు. మార్పు రావాలని అధినేత కోరుకుంటే తొలి అడుగులు వేసి సినిమాలను వినోదంగానే చూస్తూ రాజకీయం చేసే యువ జనసైనికులుగా, వీర మహిళలుగా సమస్యలపై ప్రశ్నిస్తున్నారు పోరాటం చేస్తున్నారు. ఈ తరంలో రాజకీయాధికారం సామాన్యులదే అనే దిశగా ప్రయాణం చేస్తున్నారు. 2018 నాటి ప్రజాపోరాటయాత్ర నుండి నేటి కౌలు రైతు భరోసా యాత్ర వరకూ జనసేన ఎపుడూ ప్రజాపక్షమే అని బుజువు చేస్తున్నది.

లక్ష్యం ఉంటేనే గమ్యం చేరుకోగలం. గమ్యం చేరాలి అంటే చేయి చేయి కలపాలి సంకల్పానికి ఊపిరి పోయాలి. అడుగులన్నీ కలిస్తేనే దూరాన్ని దాటగలం. అభిమానం అడ్డుగోడగా మారి ఆశయాన్ని అడుగు వేయనీయకుండా అడ్డుపడకూడదు. అవరోధాలను దాటుకుంటూ గెలుపు వైపు మన ప్రయాణం సాగాలి.

**- టీమ్ నారీస్వరం**

## పవన్ కళ్యాణ్ సిఎం కావాలి – ప్రజల సమస్యలు తీరాలి : మైఫోర్స్ మహేష్

**మదనపల్లి ( జనస్వరం )** : పవన్ కళ్యాణ్ ను సిఎం చేయడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని, మదనపల్లె నియోజకవర్గంలో జనసేన పార్టీ అభ్యర్థిని గెలిపించి పవన్ కళ్యాణ్ కు బహుమతిగా ఇస్తామని జనసేన పార్టీ రాయల దక్షిణ కోస్తా పార్లమెంటరీ సమన్వయ కర్త మైఫోర్స్ మహేష్ ప్రకటించారు. ఆదివారం మదనపల్లె రూరల్ మండలం బోడుమల్లదిన్నె లో జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి మైఫోర్స్ మహేష్ ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు మైఫోర్స్ మహేష్ ఆద్వర్యంలో మదనపల్లె నుండి బోడుమల్లదిన్నె వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. గ్రామంలోని యువత, జనసేన పార్టీ నాయకులు మైఫోర్స్ మహేష్ కు ఘనంగా స్వాగతం పలికారు. జెండా ఆవిష్కరించి, కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా జనసైనికులు పవన్ కళ్యాణ్ సిఎం కావాలని, మైఫోర్స్ మహేష్ ఎమ్మెల్యే కావాలంటూ నినాదాలు చేశారు. 60 రోజులు పాటు జనం కోసం జనసేన కార్యక్రమం మదనపల్లె నియోజకవర్గం నిర్వహించడం జరిగిందని వివరించారు. ప్రజల నుండి మంచి స్పందన లభిస్తోందని అన్నారు. రాబోయే ఎన్నికలలో జనసేన పార్టీ రాష్ట్రంలో విజయ డంకా మ్రోగిస్తుందని, మదనపల్లెలో జనసేన పార్టీ అభ్యర్థిని గెలిపించి పవన్



కళ్యాణ్ కు బహుమతిగా ఇస్తామని అన్నారు. రాష్ట్రంలో జనసేన పార్టీకి ప్రజల నుండి గొప్ప ఆదరణ లభిస్తోందని, అత్యధికంగా ఎమ్మెల్యేలు గెలిచి పవన్ కళ్యాణ్ సిఎం కావడం తథ్యం అన్నారు. అనంతరం ఇంటికి వెళ్ళి జనసేన పార్టీ సిద్ధాంతాలను తెలియజేసి రాబోయే ఎన్నికలలో జనసేన పార్టీ ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ అధ్యక్షులు అమరనారాయణ, జనసేన నాయకులు సందీప్, శంకర్, మల్లిక, సుప్రజ, సునీత, నరేష్, మనోజ్, నాగేంద్ర, సోను, హర్ష, షబ్బీర్, సల్మాన్, షామీర్, చాన్, ఆయాజ్, జాఫర్, పాల్గొన్నారు.

## నెల్లిమర్ల నియోజకవర్గంలో జనసేన పార్టీ నూతన కేంద్ర కార్యాలయం శంకుస్థాపన

**నెల్లిమర్ల ( జనస్వరం )** : భోగాపురం జాతీయ రహదారి పక్కన ఆదివారం లోకం ప్రసాద్ నెల్లిమర్ల నియోజకవర్గ జనసేన పార్టీ కేంద్ర కార్యాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేసారు. అనంతరం జగిరిన సభలో అయన మాట్లాడుతూ యువతకు ఉద్యోగాలు ఇవ్వకుండా నెలకు రూ.5వేలు ఇచ్చి వారితో సంఘ సేవచేయిస్తున్నారని, అలాగే ఉచిత పథకాలు ఇస్తున్నామని చెప్పి అధిక ధరలతో మళ్ళీ ప్రజలనుండి ఇచ్చిన పథకాలు కన్నా ఎక్కువ పిండేస్తు న్నారన్నారు. స్థానిక ఎమ్మెల్యేకు కందివలస గెడ్డలో ప్రవహిస్తున్న కెమికల్ కంపినీల వ్యర్థాలు కనించలేదా? అలాగే పూసపాటిరేగ మండలంలో చాల గ్రామాల్లో భూగర్భ జలాలు కెమికల్ కంపెనీలు వల్ల కలుషితమయ్యాయని వాటి గురించి పట్టించుకోరా? నాలుగు సంవత్సరాలు క్రితం చంద్రబాబు శంకుస్థాపన చేస్తే ఇప్పటివరకు విమానాశ్రనిర్మాణం ఎందుకు చేపట్టలేదని ప్రశ్నించారు. విద్యాశాఖ మంత్రిగా ఉన్న బొత్స సత్యనారాయణ జిల్లా నుంచే విద్యార్థులు ఎంసెట్ పరీక్ష వ్రాయడానికి విజయవాడ వెళ్లాల్సిరావడం బాధాకరమన్నారు. ఇలా చెప్పుకొంటూపోతే వేల సమస్య లున్నాయని మరి మనం వైఎస్ జగన్ ఎందుకు నమ్మా



లన్నారు. ఆర్థికంగా చితికిపోయిన వేల మంది కౌలు రైతులకు 5 లక్షలు చొప్పున సహాయం అందించదమే కాకుండా తాను సంపాదించిన ప్రతీ పైసా పవన్ కళ్యాణ్ పేదలకు వెచ్చిస్తున్నారన్నారు. జనసేన అధికారంలోకి వచ్చేందుకు వచ్చే ఎన్నికల్లో అందరం గాజుగ్లాస్ కు ఓటేసి మంచి మనసున్నపవన్ కళ్యాణ్ను ముఖ్యమంత్రి చేయాలన్నారు. రాష్ట్రంలో వైకాపా పాలన అవినీతి పాలనగా మారిందని అన్నారు. ఆ నాయకులు ప్రజలను తీవ్ర ఇబ్బం దులకు గురిచేస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా ఎప్పుడో చంద్రబాబు నాయుడు శంఖుస్థాపన చేసిన విమానా శ్రయానికి మళ్లీ జగన్ మోహనరెడ్డి చేయడం హాస్య స్పదంగా ఉందన్నారు. ఇప్పుడే విమానాలు ఎగిరినట్లు గాబరాగాబారాగా అక్కడ గ్రామాలను ఖాళీ చేయించారని అన్నారు. ఇళ్లు నిర్మాణం పూర్తికాలేదు కొంత సమయం ఇవ్వండని కోరినప్పటికి కనీసం పట్టించుకోలేదని అన్నారు.అంతేకాక ఆయన శంఖుస్థాపనకు వచ్చినరోజే పూసపాటి రేగ మండలం కందివలస వద్ద గెడ్డ ఆక్రమించుకొని రహదారిని నిర్మాణం చేసిన ఫార్మా కంపెనీపై కనీస చర్యలు లేవన్నారు. అలాగే అల్లాడపాలెం గ్రామ పరిసరాల్లో నీటిని మంత్రులు, ఎమ్మెల్యేలు తాగితే అక్కడ పరిస్థితి ఏంటో అర్థమవుతుందని అన్నారు. ఎందుకంటే నీరంతా ఫార్మా కంపెనీల వ్యర్థాలతో తాగలేని స్థితితో ఉన్నాయన్నారు. అలాగే సంక్షేమ పథకాలు ఆ పార్టీ నాయకులకు తప్ప పేదలకు అందే పరిస్థితి రాష్ట్రంలో నేడు లేదని అన్నారు. అంతేకాక ఎవరైనా వారికి వ్యతిరేకంగా కాని పథకాలు అందలేదని అంటే వారిని ఇబ్బందులకు గురిచేయడం చాలా దారుణమని అన్నారు. అనంతరం శంకుస్థాపనకు హాజరైన సుమారు 2000 మంది మహిళలకు చీరలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాజు. చక్రవర్తి, రవితేజ, ఖాన్ భోగాపురం మండల అధ్యక్షులు వందనాల రమణ, నియోజకవర్గ సీనియర్ నాయకులు పల్ల రాంబాబు, పల్లంట్ల జగదీష్ జోగారావు, పైల శంకర్, గోవిందు, సతీష్, రాంచంద్ర, వీర మహిళలు అట్టాడ ప్రమీల బాసి దుర్గ, హైమ జనసైనికులు తదితరులు పాల్గొన్నారు

## తణుకు పట్టణంలో జనంలోకి జనసేన జనం కోసం

**తణుకు ( జనస్వరం )** : పట్టణంలోని 1వ వార్డు హౌసింగ్ బోర్డ్ కాలనీ నుండి తణుకు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ విడివాడ రామచంద్ర రావు గారి ఆధ్వర్యంలో జనంలోకి జనసేన జనం కోసం జనసేన అనే కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ గారి సిద్ధాంతాలను ఆశయాలను రాష్ట్ర ప్రజలకు ఆయన చేసిన సేవలను తెలియజేశారు. హౌసింగ్ బోర్డ్ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థలు బాగోలేదని వర్షాకాలం వస్తే హౌసింగ్ బోర్డ్ కాలనీ మొత్తం చెరువులు తలపించే విధంగా ఉంటుందని దోమల బెడద అధికంగా ఉంటుందని, హౌసింగ్ బోర్డ్ కాలనీవాసులు విడివాడ రామచంద్రరావు గారి దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ విషయమై స్థానికులు ఇచ్చిన కంప్లైంట్ ని అధికారులు దృష్టికి తీసుకెళ్లి తక్షణం పరిష్కారం అయ్యేలా చూస్తానని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. చెత్త పన్ను చాలా ఎక్కువగా



వేస్తున్నారని కాలనీవాసులు తెలియజేశారు. తక్షణమే దీనిపై అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ తరఫున డిమాండ్ చేస్తామని అన్నారు.

## అకాల వర్షాల వలన నష్టపోయిన రైతులను తక్షణమే ఆదుకోవాలని డిమాండ్



**అమలాపురం ( జనస్వరం )** : అకాల వర్షాల వలన నష్టపోయిన రైతులను తక్షణమే ఆదుకోవాలని అమలాపురం జనసేన నాయకులు కోరారు. వారు మాట్లాడుతూ తడిసిన, మొలకెత్తిన, రంగు మారిన ధాన్యాన్ని ఆన్ లైన్ లో కాకుండా ఆఫ్ లైన్ కొనుగోలు చెయ్యాలని కోరారు. జనసేన పార్టీ అమలాపురం నియోజకవర్గం ఇంచార్జ్ శెట్టిబత్తుల రాజబాబు ఆధ్వర్యంలో జనసేన పార్టీ నాయకులు జిల్లా కలెక్టర్ ను కలిసి విజ్ఞాపనా పత్రాన్ని ఇవ్వడం జరిగింది. దీనిపై కలెక్టర్ స్పందించి తక్షణమే కొనుగోలు చేస్తామని మాట ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రోగ్రామ్స్ కార్యదర్శి మహాదశ నాగేశ్వరరావు గారు జిల్లా ప్రధాన కార్యదర్శి సందాడి శ్రీనుబాబు, పేరూరు ఎంపిటిసి పనసా బుజ్జి,, సుధా చిన్న, మోకా బాలయోగి, కుంపట్ల వెంకట రమేష్, పొనకల ప్రకాష్, ఆకేటి వెంకన్న, గొలకోటి వెంకటేష్, పినిశెట్టి సురేష్ తదితరులు ఉన్నారు.

## తెర్లం మండలంలో జనసేన ప్రజా చైతన్య యాత్ర



**బొబ్బిలి ( జనస్వరం )** : తెర్లం మండలంలో ఉన్న చిన్న శివడ వలస గ్రామం, బొబ్బిలి మండలం శివడ వలస గ్రామంలో స్థానిక జనసైనికులు ఆహ్వానం మేరకు జనసేన ప్రజా చైతన్య యాత్రలో భాగంగా 16వ రోజు బొబ్బిలి నియోజకవర్గం ఇంచార్జ్ అప్పలస్వామి పర్యటించడం జరిగింది. ఇంటింటికి వెళ్లి సమస్యలు తెలుసుకొని సమస్యలు పరిష్కారానికై తగు కార్యచరణ రూపొందించడం జరిగింది. చిన్న శివడ వలస ప్రధాన సమస్య రోడ్డు అనేది గుర్తించడం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే గాని మండల నాయకులు గాని మారుమూల ప్రాంతం అయినందున ఈ గ్రామాన్ని పట్టించుకోవడం లేదు ఇంతవరకు కూడా ఎవరు కూడా వెళ్లలేదన్నారు. ఈరోజు బొబ్బిలి నియోజకవర్గ ఇన్చార్జ్ అప్పలస్వామి గారు గ్రామాన్ని పర్యటించి ప్రధాని సమస్య రోడ్డు అని తెలుసుకొని ఆ రోడ్డు యొక్క సమస్యను గవర్నమెంట్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికై కృషి చేస్తామన్నారు.

## యువ క్రీడాకారులకు ప్రోత్సాహాన్ని అందించిన జనసేన నాయకులు మర్రపు సురేష్



**విజయనగరం ( జనస్వరం )** : గజపతినగరం నియోజవర్గం నాయకులు మర్రపు సురేష్ గవర్నమెంట్ కాలేజ్ గ్రౌండ్ లో జరుగుతున్న గజపతినగరం ప్రీమియం లీగ్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణలో భాగంగా క్రీడాకారులను పలకరించారు. కొండకిండాం మరియు మెంటాడ జట్టుల మధ్య పోటి జరుజుతున్న నేపథ్యంలో ఇరుజట్టులను పరిచయం చేసుకుని అనంతరం క్రీడాకారులను ఉత్తేజపరిచేందుకు మైదానంలో బ్యాటింగ్ చేసిన అనంతరం ఇరవై వేల రూపాయలు టోర్నమెంట్ నిర్వహించే వారికి అందజేశారు.

## కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న వినోద్ కు ఆర్థిక సహాయం అందించిన జనసేన నాయకులు



**కదిరి ( జనస్వరం )** : నియోజకవర్గం NP కుంట మండలం లోని మేకల చెరువు గ్రామానికి చెందిన 28ఏళ్ల వినోద్ గారికి రెండు కిడ్నీలు చెడిపోయి కిడ్నీ దాతలు కోసం సంవత్సర కాలం ఎదురు చూశారు. ఫలితం లేక చివరికి తన భార్య కిడ్నీ ఇవ్వడానికి ముందుకొచ్చింది. ఆపరేషన్ ఖర్చుకి 4లక్షలు అవసరం అని డాక్టర్లు చెప్పడంతో ఈ విషయం జనసేన నాయకుడు కొట్టి కుమార్ దృష్టికి తీసుకురావడంతో తక్షణమే స్పందించి జనసేన నాయకులతో కలిసి 21,116 రూపాయల సహాయం చెయ్యటం జరిగింది. ఈ కార్యక్రమంలో కేవీ రమణ, షేక్ ఫయాజ్ ,చౌదరి శ్రీనివాస్, షేక్ కలేశా, కిరణ్, శ్రవణ్, లక్ష్మణ, మస్తాన్, శ్రీనాథ్, రమేష్, చౌదరి, అనిల్ కుమార్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## పనిచేసిన వారికి జీతాలు ఇవ్వాలని జగనన్నకు చెబుతాం : గునుకుల కిషోర్




**నెల్లూరు ( జనస్వరం )** : లస్కర్లతో పాటు జలవనరుల శాఖకు సంబంధించి చాలా మందికి సరిగా జీతాలు అందడం లేదని.... 22 నెలలుగా జీతాలు ఇవ్వని కారణంగా లస్కర్లు చేస్తున్న దీక్షకు జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ ఈ రోజు కలసి వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంట గెలవలేనమ్మ రచ్చకెక్కిందంట సొంత జిల్లాలో వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్న కాకాని అన్నదాతను పట్టించుకోకుండా రాష్ట్రాన్ని మొత్తం ఉద్ధరిస్తాను అన్నట్టు తిరగడం హాస్యాస్పదం. జగనన్నకు చెప్పాల్సిన అవసరం లేదు సమస్యలతో అందరూ వీధిన పడే దుస్థితి ఏర్పడింది. తెల్లవారుజామున నుంచి రాత్రి పడుకోబోయే వరకు అన్నదాత గురించి ఆలోచిస్తూ సరైన సమయాలలో నీటిని వృధా కాకుండా పనిలో నిమగ్నమైన లస్కర్లకు 22 నెలలుగా జీతాలు ఇవ్వక పోవడం అమానుషం. ఎన్నికల ముందర ఎన్నో వాగ్దానాలు చేసి ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి కనీసం ఔట్సోర్సింగ్, చిన్నాచితకా ఉద్యోగస్తులకు కూడా జీతాలు ఇవ్వలేని పరిస్థితి నెలకొంది. పార్ట్ టైం చేస్తున్నారు కాబట్టి వీళ్ళు వీధికి ఎక్కారు. పర్మినెంట్ గా ఉన్న వారికి కూడా మూడు నెలలకు ఒకసారి జీతాలు అందే పరిస్థితి ఇప్పటికే ఈ శాఖ నుంచి కొంతమంది ఉద్యోగులు బ్యాంకు ఈ ఎమ్ ఐ తేదీలు మార్చాలని మా గవర్నమెంట్ జీతాలు సరిగా ఇవ్వడం లేదని తెలిపిన విషయమే సంగతి విధితమే. అవగాహనా లోపంతో ఈ ప్రభుత్వము పనిచేసిన వారికి జీతాలు ఇవ్వలేని పరిస్థితి నెలకొంది. ఇంతకుముందున్నదు 22 నెలల జీతాలు ఆపడం కనీసం ప్రైవేట్ సంస్థల నుంచే చూడలేదు. ఈరోజు గవర్నమెంట్ శాఖ నుంచి ఎదురుచూడాల్సిన పరిస్థితి. రెండవ కారుకి పంట రెడీ అవుతున్న తరుణంలో వీరి జీతాల నిధులు వెంటనే విడుదల చేయాలి. గతంలో ధాన్యాన్ని గిట్టుబాటు ధర కల్పించలేక అకాల వర్షానికి నష్టాలను నష్టపరిహారం అందించలేకపోయిన మంత్రి కాకాని చర్యల వల్ల జిల్లాలో అన్నదాతల పరిస్థితి కూడా అతలాకుతమవుతుంది. వీరు చేస్తున్న న్యాయ పోరాటానికి మద్దతుగా జనసేన పార్టీ తరపున నిలుస్తాము. సమస్యను అధిష్టానం దృష్టికి తీసుకువెళ్ళి, పరిష్కారమయ్యే వరకూ తోడుగా నిలుస్తామని తెలిపారు. లస్కర్లు తమ జీతాల కొరకు చేస్తున్న నిరాహార దీక్షకు సంఘీభావం తెలుపుతూ జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ తో పాటు చిన్న రాజా, ప్రశాంత్ గౌడ్, మౌనేష్, ప్రసన్న, బన్నీ వర, హేమచంద్ర యాదవ్, అమీన్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## జనం కోసం పవన్ – పవన్ కోసం మనం కార్యక్రమం



**కాకినాడ ( జనస్వరం )** : కరప మండలం పెదకొత్తూరు గ్రామం లో గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు అల్లు గంగాద్రి గారి ఆధ్వర్యంలో జనం కోసం పవన్ -పవన్ కోసం మనం కార్యక్రమం ద్వారా ఇంటింటికి పాదయాత్ర చేస్తూ జనసేన పార్టీ PAC సభ్యులు, కాకినాడ రూరల్ ఇంచార్జ్ పంతం నానాజీ సమస్యలు తెలుసుకున్నారు. పెద్దకొత్తూరు గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్థంగా ఉంది. ( కాలువలు పూర్తిగా లేవు) త్రాగు నీటి, మంచి నీరు వచ్చే సమయం సరిగాలేదని అన్నారు. స్మశానంలో సరైన సదుపాయాలు లేవు. వర్షం వస్తే దహన సంస్కారాలు చేయటంలో చాలా ఇబ్బందులు పడుతున్నారు. రైసు మిల్లుల పొల్యూషన్ వలన మంచి నీళ్ళుతాగే నుయ్యి మొత్తం పాడయి పోయింది. RBKల ద్వారా రైతులకు ఎటువంటి ఉపయోగం లేదు. RBK సెంటర్లు YCP కార్యాలయాలుగా మారి పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. YCP గ్రామ కన్వీనర్లు ధాన్యం కొనుగోలు చేసి కమిషన్ ఏజంట్లుగా పనిచేస్తున్నాడు. ప్రభుత్వ అధికారుల నిర్లక్షం. కారణంగా వరికి బదులుగా సన్నాలుగా ఈ క్రాప్స్ నమోదు చేయడంతో ఈ ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదు. వారి పొలాల నుండి RBK సెంటర్ కి ధాన్యాన్ని తరలించేందుకు రవాణా ఖర్చులు చెల్లించడం లేదు. తడిసిన ధాన్య, మొక్కలు వచ్చిన ధాన్యం విషయంలో రైతులకు సరైన న్యాయం చేయాలని, గిట్టుబాటు ధర కల్పించాలి. డ్వాక్రా మహిళలు! రుణాలు మంజూరు కాలేదు. బటన్ రెడ్డి బటన్ నొక్కి 45 రోజులు దాటింది. ఈ కార్యక్రమం లో స్థానిక జనసేన నాయకులు, కరప మండల నాయకులు, కాకినాడ రూరల్ మండల నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

## బొండపల్లి గ్రామంలో6వ రోజు జనవాణి – జన చైతన్య యాత్ర



**చీపురుపల్లి ( జనస్వరం )** : గరివిడి మండలం బొండపల్లి గ్రామంలో జనసైనికులు ఆధ్వర్యంలో 6వ రోజు జనవాణి – జన చైతన్య యాత్రలో భాగంగా బొండపల్లి గ్రామంలో జరిగింది. ప్రతి గడపకు పవన్ కళ్యాణ్ గారి సిద్ధాంతాలను ఆశయాలను, మేనిఫెస్టో తీసుకెళ్లడం జరిగింది. మరియు ముఖ్యంగా రైతులకు రుణమాఫీ కల్పించమని, వెళ్లిన ప్రతి ఇళ్లలో తాగునీటి సమస్యలు మరియు హౌస్సింగ్ బిల్లుల గురించి పరిష్కరించమని గ్రామ ప్రజలు వారి సమస్యలను తెలియపరిచారు. అలాగే గ్రామంలో మాకు ఊహించని అశేషమైన ప్రజల స్పందన లభించిందన్నారు. ప్రతి ఒక్కరూ పవన్ కళ్యాణ్ గారికి ఒక అవకాశం ఇద్దాం అనే మాటే వినిపిస్తుందన్నారు. గ్రామం మొత్తం ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు సహకారం లభించినందున పవన్ కళ్యాణ్ గారి తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఇలాగే మిగిలిన నియోజకవర్గంలో ఉన్న గ్రామాల్లో కూడా పవన్ కళ్యాణ్ గారు సిద్ధాంతాలను ఆశయాలను సామాన్య ప్రజల కోసం ఆయన ఏం చేస్తారో అన్నది ప్రతి ఒక్కరికి తెలియజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి ప్రతాప్, పండు, మని, వెంకటేష్, రామ్, ధను, కళ్యాణ్ మరియు నియోజకవర్గ జనసైనికులు పెద్ది వెంకటేష్, అగురు వినోద్ కుమార్, గేడ్డి గొల్లబాబు, చందక బాలకృష్ణ, బాకూరి శ్రీను, లెంక జగదీశ్, పైల ధనుంజయ, రెడ్డి ప్రతాప్ , చిరంజీవి మరియు జనసైనికులు పాల్గొన్నారు.

## రైతులకు నష్ట పరిహారం అందించాలని ఏపీ శివయ్య డిమాండ్




**చిత్తూరు ( జనస్వరం )** : అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకునే విషయంలో సీఎం జగన్మోహన్ రెడ్డి గారు దొంద వైఖరి వీడనాడాలని జనసేన పార్టీ చిత్తూరు ఉమ్మడి జిల్లాల కార్యదర్శి ఏపీ శివయ్య హెచ్చరించారు. ప్రతిపక్షంలో ఉండగా ఒక విధంగా అధికారంలోకి వచ్చిన తర్వాత మరో విధంగా వ్యవహరించడం జగన్మోహన్ రెడ్డి గారికి సరికాదన్నారు. నాడు అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులను ఎకరాకి కనీసం 30 వేల రూపాయలు ఇవ్వాలన్న ఆయన నేటి ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా అంతకుమించి ఇవ్వాల్సింది పోయి కనీసం మొత్తం కూడా ఇవ్వకుండా నిర్లక్ష్యం వహించడం ఎంతవరకు సబబు అని ఏపీ శివయ్య ప్రశ్నించారు. పంటలకే తక్కువ మొత్తంలో సమయం మించిపోయిన తర్వాత ఆదుకుంటున్నాట్టు పేరుతో చిల్లర నిధులు విడుదల విడుదల చేసి రైతులను ఆదుకుంటున్నాట్లు సీఎం గారు ప్రకటనలు ఇస్తున్నారని ఆయన విమర్శించారు. సాధారణ పంటలకే ఇలా చేస్తే వాణిజ పంటలను సాగు చేస్తున్న రైతులకు ఈ మొత్తం ఎక్కడికి సరిపోతుందని ఆయన ప్రశ్నించారు.

## రెడ్ క్రాస్ దినోత్సవం సందర్భముగా పంచదారకి సన్మానం



**రాజోలు ( జనస్వరం )** : రాజోలు మండలం పొదలాడ గ్రామానికి చెందిన పంచదార చినబాబు గారికి జిల్లాకలెక్టర్ హిమాన్షు శుక్ల గారుచే "సన్మాన సత్కారాన్ని" అందుకునారు. పొదలాడ గ్రామానికి చెందిన మన పంచదార చినబాబు చేసిన సేవలు మన అందరికీ ఆదర్శనీయం మని చినబాబు కరోనా సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా మానవ సేవే మాధవ సేవ అనే నినాదం తో ఆక్సిజెన్ సిలిండర్స్ ఎంతో మందికి తన సొంత ఖర్చులతో అంద చేశారు.

## హజ్ యాత్రికులు 83వేల అదనపు భారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించాలి : పోతిన మహేష్



**విజయవాడ ( జనస్వరం )** : విజయవాడ నగర అధ్యక్షులు, రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి పోతిన వెంకట మహేష్ ఈరోజు తన కార్యాలయం నుంచి విడుదల చేసిన వీడియోలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ నుంచి హజ్ యాత్రకు వెళ్లాలనుకునే ముస్లింలకు జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం అనేక ఇబ్బందులకు గురి చేస్తుందని, ఆంధ్రప్రదేశ్ నుంచి మక్కాకి వెళ్ళాలనుకునే ముస్లింలకు 83వేల రూపాయల అదనపు భారం భరించాల్సిన పరిస్థితి వచ్చిందని, దీని మీద రాష్ట్ర ప్రభుత్వం గాని, హజ్ కమిటీ గాని ఇప్పటివరకు స్పందించకపోవడం చాలా దారుణమని, తెలంగాణ నుంచి హజ్ యాత్రకు వెళ్తే విమాన ఖర్చులు గాని ఇతర సౌకర్యాలకు గాని అయ్యే ఖర్చు కేవలం 3 లక్షల 5 వేల రూపాయలే అని, ఆంధ్రప్రదేశ్ నుంచి వెళ్తే 3 లక్షల 88వేల రూపాయల ఖర్చవుతుందని ఈ 83 వేల రూపాయల అదనపు భారం వేయడం వల్ల హజ్ యాత్రకు వెళ్ళే ముస్లింలు తీవ్ర ఇబ్బందులు గురవుతారని, రాష్ట్ర ప్రభుత్వం మరియు హజ్ కమిటీ తక్షణమే స్పందించి కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ఈ 83 వేల రూపాయలు తగ్గించాలని, కేంద్రం నుంచి సానుకూల నిర్ణయం రాకపోతే వెంటనే రాష్ట్ర ప్రభుత్వమే ఈ 83 వేల రూపాయల భారాన్ని భరించి రాష్ట్రం నుంచి మక్కా వెళ్లే ముస్లింలకు అండగా నిలబడాలని, రాష్ట్ర ప్రభుత్వంను డిమాండ్ చేస్తున్నామని, అవినాష్ రెడ్డి గురించి సీఎం జగన్మోహన్ రెడ్డి గారు అనేకసార్లు ఢిల్లీకి వెళ్లారని, ఆంధ్రప్రదేశ్లో ముస్లింల గురించి వారి మీద పడే అదనపు భారం గురించి కనీసం కేంద్రానికి ఒక లేఖ అయినా రాస్తారో లేదో రాష్ట్రంలోని ముస్లింలకి సమాధానం చెప్పాలని, డిమాండ్ చేస్తున్నామని, రాష్ట్రంలోని ముస్లింలందరూ కూడా హజ్ యాత్ర వెళ్లడానికి గన్నవరం ఎయిర్పోర్ట్ కే రావాలనే నిబంధనలు వలన రాష్ట్రంలోనే ఇతర ప్రాంతంలో నీ ముస్లింలు తీవ్ర ఇబ్బంది పడతారని కేవలం ఈ రాష్ట్ర ప్రభుత్వం పబ్లిసిటీ కోసమే వారిని ఈ విధంగా ఇబ్బంది పెడుతుందని కావాలనే జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం కొత్త నిబంధనలు పెట్టి 60 వేల రూపాయలు ఆర్థిక సాయం అందిస్తున్నామనే అంశంతో 83వేల రూపాయల అదనపు భారం వేస్తే ఏ విధంగా ముస్లింలు మక్కా నీ సందర్శించగలరో మీరు సమాధానం చెప్పాలని దీని మీద రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించి వారి మీద పడే 83 వేల రూపాయలు అదనపు భారం నుండి వారికి ఉపశమనం కలిగించాలని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అదేవిధంగా గత ఏడాది హజ్ యాత్రకు వెళ్లి నటువంటి 102 మంది పైగా ముస్లింలకు ఆర్థిక సాయం అందించలేదని వారికి తక్షణమే ఆర్థిక సాయం అందించాలని అదేవిధంగా ఈ ఏడాది హజ్ యాత్రకు వెళ్లే ముస్లింలకు వారు వెళ్ళే లోపే వారి ఖాతాలో ఆర్థిక సాయం అందించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నామన్నారు.

## సోమశిల ప్రాజెక్టు ఆప్రాన్ పనులను వెంటనే పూర్తి చేయాలి




**నెల్లూరు ( జనస్వరం ) :** సోమశిల ప్రాజెక్టు వద్ద కోట్ల రూపాయలతో జరుగుతున్న ఆప్రాన్ పనులను పరిశీలించి వెంటనే పూర్తి చేయాలని జన సేన పార్టీ మండల అధ్యక్షులు షేక్ మహబూబ్ మస్తాన్ కోరారు. ఆయన మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలు ముందు వర్షాలు కారణంగా డ్యామ్ ముందు భాగము 20 నుంచి 30 అడుగులు గోతులు పడ్డాయి. భారీ వర్షాలు కారణంగా డ్యామ్ ముందు నిర్మాణం పనులు కోసం గత ఏడాది ఫిబ్రవరి నెలలో సాయికృష్ణ సంస్థ 117 కోట్లతో టెండర్ దక్కించుకుంది. ఈ ఆప్రాన్ పనులు మార్చ్ నెలలో ప్రారంభం అయిన ఏడాది కాలం దాటిన ఇప్పటివరకు పూర్తి కాకపోవడం వైసిపి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని అన్నారు. ఆప్రాన్ పనులు చేయటంలో జలవనరులు అధికారులు నిర్లక్ష్యమా లేక గుత్తేదారుల బిల్లు కోసంనిర్లక్ష్యమా అని తెలిపారు. అనంతరం ఆఫ్రన్ పనులు వెంటనే పూర్తి చేయాలని జనసేన పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా ఎడమ వైపు ఉన్న రిటైనింగ్ వాల్ ఎత్తు ఎడల్పు పెంచాలని నది పరివాహక ప్రాంతాల ప్రజలు ఇబ్బందులకు గురి కాకుండా రాబోయే రోజుల్లో వచ్చే వర్షాకాలంలో దీనిని పూర్తి స్థాయిలో చేయాని యెడల ప్రాజెక్టు ప్రమాదాలు ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. కార్యక్రమంలో జనసేన పార్టీ మండల కార్యదర్శి లింగా బత్తిన హరీష్ పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యం కొనుగోలు చేసి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



**రాజోలు ( జనస్వరం ) :** రాజోలు నియోజక వర్గం బి సావరం గ్రామంలో రైతు బరోసా కేంద్రం సాక్షిగా జరుగుతున్న నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నదాత ఆక్రందన. ఇటీవల కాలంలో కురిసిన అకాల వర్షాలు కారణంగా చేతికి అందిన వరి పంట పూర్తిగా తడిసిపోయి మొలకలు వచ్చిన సంఘటన వెలుగు చూసింది. రాజోలు జనసేన పార్టీ నాయకులు బొంతు రాజేశ్వర రావు గారి దృష్టికి ఆ ప్రాంతం రైతులు తీసుకు వెళ్లగా ఆయన వెంటేనే స్పందించి పంట నష్టపోయిన రైతులను కలిసి వారికి ధైర్యాన్ని ఇచ్చారు. రైతు కంట కన్నీరు పెట్టించిన గత ప్రభుత్వాలు ఏమైనయో చూసి కుడా వైసీపీ ప్రభుత్వం కళ్ళు తెరవాలి అని అయన హితవు పలికారు. రైతుకి గిట్టుబాటు ధర కల్పించాలి అని కోరారు. తడిసిన బస్తాకి 1550 రూపాయల నుంచి 1670/- వరకు ధర కల్పించాలి అని కోరారు. వరి పంట పూర్తిగా తడిసి మొలకలు వచ్చి పంట పూర్తిగా నష్టపోయిన రైతులకు ఏకరాకు కనీసం 35వేల వరకు పంట నష్ట పరిహారం క్రింద చెల్లించి రైతులను ఆదుకుని ఆత్మహత్యలకు గురికాకుండా చూడాలి అని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం సకాలంలో స్పందించక పోతే భవిష్యత్తులో పరిణామాలు చాలా తీవ్రంగా ఉంటాయి, భవిష్యత్తులో రైతు తమ మద్దతు దర కోసం జనసేన పార్టీ పెద్ద యెత్తున ఉద్యమాలు చేస్తుంది అని వైసీపీ ప్రభుత్వానికి హెచ్చరిక జారీ చేశారు. రైతాంగానికి ప్రకృతి విపత్తులు సంభవించిన్నప్పుడు విడుదల చేయవలసి ఫండ్ నీ వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## వైసీపీ విముక్తి ఆంధ్ర ప్రదేశ్ జనసేన లక్ష్యం : డా.రవికుమార్ మిడతాన




**విజయనగరం ( జనస్వరం ) :** జగన్ రెడ్డి ఇలాంటి టోల్ ఫ్రీ నంబర్లు వందల కొద్ది పెట్టినా... ప్రజా సమస్యల ఫోన్ కాల్స్ తో మీ టెలిఫోన్ జంక్షన్ బాక్స్ లు జామ్ కావాల్సిందే కానీ ప్రజా సమస్యల పరిష్కారం కావని జనసేన పార్టీ జిల్లా సీనియర్ నాయకులు డా.రవికుమార్ మిడతాన ధ్వజమెత్తారు. ఆయన పత్రికా ముఖంగా మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రారంభిస్తున్న "జగనన్నకు చెబుదాం" కార్యక్రమంకు ఇప్పటికే జిల్లాల్లో జరుగుతున్న స్పందన కార్యక్రమం కు మధ్య వ్యత్యాసం ఏమైనా ఉందా..? గడిచిన నాలుగు సంవత్సరాలుగా స్పందనకు కాళ్లు అరిగేలా తిరిగినా ప్రయోజనం ఏమైనా వుందా? రాష్ట్రంలో గడిచిన 4 సంవత్సరాలుగా అన్ని వర్గాల ప్రజలు చిన్నాభిన్నమైపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. మన రాష్ట్రంలో ఇప్పుడు సమస్యలు లేనివారు ఎవరని అన్నారు. మీ ప్రభుత్వ పాలనపై వేలెత్తి చూపిన వారిపై దాడులు, అక్రమ అరెస్టులు, ఆస్తుల ధ్వంసం ద్వారా ఇబ్బందులు పడుతున్న వారి సమస్యలు పరిష్కరిస్తారా..? రాష్ట్రంలో గడిచిన నాలుగు సంవత్సారాలలో ప్రతి ఒక్కరి జీవితం సమస్యల వలయం గానే మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.

## 6 వ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించిన రెడ్డి అప్పల నాయుడు



**ఏలూరు ( జనస్వరం ) :** 6వ డివిజన్ చాటపర్రు రోడ్ లో స్థానిక నాయకులు హరీష్, రాజేష్, నాగేశ్వరరావు గారి ఆధ్వర్యంలో ఈరోజు రెడ్డి అప్పల నాయుడు గారి చేతుల మీదుగా చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. ఇది లంకకు వెళ్లే దారి.. నిత్యం రాకపోకలతో రద్దీగా ఉండే ప్రాంతం.. ఇటువంటి ప్రాంతంలో చదివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ వేసవికాలం అంతా వచ్చిపోయే ప్రజలకు దాహార్తిని తీర్చడానికి ఈ కార్యక్రమం తలపెట్టడం జరిగింది.. పవన్ కళ్యాణ్ గారు ప్రజల్లో ఉండి ప్రజల తరపున సమస్యలు పరిష్కారంగా ప్రజలకు సహాయం చేస్తూ ప్రజల మనసులను గెలుచుకోవాలి అని వారు ఆపదలో ఉంటే సహాయం చేయడం జనసేన పార్టీ నైజం, నాయకులు వీర మహిళలు జనసైనికుల నైజం.. అందరూ సమిష్టిగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని దానిలో భాగంగానే ఈరోజు ఏలూరులో మూడు చోట్ల చలివేంద్రాలను ప్రారంభించడం జరిగిందని అన్నారు..

## జనం కోసం జనసేన కార్యక్రమంలో సమస్యల ఏకరువు



**నర్సీపట్నం ( జనస్వరం ) :** సీతన్న అగ్రహారం గ్రామంలో జనసేన నాయకులు నమ్మి రమణరాజు, నమ్మి మంగరాజు, సప్పా నానాజీల ఆధ్వర్యంలో రెండో రోజు జనం కోసం జనసేన కార్యక్రమం నిర్వహించారు. జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులకు గ్రామస్థులు సాధరంగా ఆహ్వానించి హారతులు పట్టారు. అనంతరం ప్రతీ గడపకు వెళ్లి సమస్యను అడిగి తెలుసుకున్నారు. దీంతో గ్రామస్థులు జనసేన నాయకులు పలు సమస్యలను ఏకరువు పెట్టారు. ముఖ్యంగా గ్రామంలో గ్రామంలో వ్యక్తిగత మరుగుదొడ్లు నోచుకోలేదని, పారిశుధ్యం వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని చెప్పారు. అలాగే జగనన్న ఇళ్ల స్థలాలు నేటికి మంజూరు చేయలేదని, ఇచ్చిన కాస్త ఇళ్లకు బిల్లులు ఇవ్వడం లేదని వీరి ముందు వాపోయారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ సీతన్నఅగ్రహారం గ్రామంలో పర్యటించినప్పుడు ప్రజలు ఎన్నో సమస్యలను తెలియజేయడం జరిగిందన్నారు. ప్రధానంగా మంచినీటి సమస్య అధికంగా ఉందన్నారు. జగనన్న లేఅవుట్ల లేదన్నారు. కట్టిన ఇళ్లకు కూడా బిల్లులు మంజూరు చేయలేదన్నారు. అధికారులకు ఎన్నిసార్లు తెలియజేసినా పట్టించుకోలేదని వాపోయారన్నారు. దీనిపై వారం రోజుల్లోగా సమస్యలను పరిష్కరించకపోతే గ్రామస్థులతో కలిసి ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం మున్సిపాలిటీ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్, మాకవరపాలెం మండల నాయకులు కర్రి సంతోష్, గూడెపు తాతబాబు, జనసైనికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సిఎం క్యాంప్ ఆఫీస్ ముందు రైతులతో ధర్నా చేస్తాం : గాదె వెంకటేశ్వరావు



**వేమూరు ( జనస్వరం ) :** ఆవుల వారిపాలెం, పెసర్లంక, సుగ్గునలంక మరియు చిలుమూరులంక గ్రామాలలో అకాల వర్షానికి దెబ్బతిన్న మొక్కజొన్న, పసుపు, అరటి తోటలను జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరావు పరిశీలించి రైతులను పరామర్శించటం జరిగినది. ఈ సందర్భంగ గాదె మాట్లాడుతూ జగన్ రెడ్డి ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులకు మొక్కజొన్న క్వింటాకు రూపాయలు 1960/- పసుపు క్వింటాకు రూపాయలు 7000/- అరటి తోటలకు ఎకరాకు రూపాయలు 30000/- లు ఇవ్వాలని డిమాండ్ చేయటం జరిగినది. లేని పక్షంలో తాడికొండలోని సిఎం క్యాంప్ ఆఫీస్ ముందు రైతులతో ధర్నా చేస్తామని హెచ్చరించటం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బండారు రవికాంత్, జిల్లా నాయకులు నారదాసు ప్రసాద్, సోమరౌతు అనురాధ, నెల్లూరు రాజేష్, కొల్లూరు మండల అధ్యక్షులు బొందలపాటి చలమయ్య, మండల ప్రధాన కార్యదర్శి ఈమని మణికంఠ, కార్యదర్శులు రావూరి పాండురంగారావు, సుగ్గున శంకరావు, యెర్రు హరిబాబు, సనకా గోపి, నాగ సురేష్, నాగరాజు, కోన పోతురాజు మరియు బాలాజీ, పెసర్లంక ఎంపిటిసి శివ సుబ్రహ్మణ్యం, చావలి ఎంపిటిసి నగేష్ మరియు జనసైనికులు పాల్గొన్నారు.

## బస్ షెల్టర్ నందు మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని వినతి

రాజంపేట ( జనస్వరం ) : పరిధిలోని టి. సుండుపల్లి మండల కేంద్రంలో బస్ షెల్టర్ నందు మరుగుదొడ్లు ఏర్పాటు కొరకు టి.సుండుపల్లి తహశీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ విశ్వనాద్ రెడ్డి గారికి జనసేనపార్టీ తరపున వినతిపత్రాన్ని అందజేసారు. జనసేనపార్టీ నాయకులు రామ శ్రీనివాస్ మాట్లాడుతూ టి. సుండుపల్లి మండల ప్రధాన కేంద్రమైన బస్ షెల్టర్ వద్ద మరుగుదొడ్లు లేక దూరపు ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులు, దూరప్రయాణాలు చేసే వారికి మహిళలు, స్కూల్, కాలేజ్ పిల్లలు, వృద్ధులు పలు రకాల ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కావున సదరు విషయమై ఆర్. టి. సి.డి.ఎం గారికి తెలిపి సదరు బస్ షెల్టర్ నందు మరుగుదొడ్లు ఏర్పాటు కోసం కృషి చేయాలని జనసేనపార్టీ మరియు ప్రజలు తరపున కోరుతూ ప్రజా నిత్య అవసరాల కోసం మరుగుదొడ్లకు తగిన నిధులు మంజూరుచేయాలని కోరారు. నిర్మాణ మరమ్మతుల పనులు వెంటనే పరిగణలోకి తీసుకుని తక్షణమే పబ్లిక్ టాయిలెట్లు పనులు చేపట్టాలని జనసేనపార్టీ తరపున డిమాండ్ చేశారు.



# సర్వేపల్లి కాలువపై వంతెనకు శంకుస్థాపన చేసిన కేతంరెడ్డి వినోద్ రెడ్డి

**– రాష్ట్ర స్థాయి జగన్ మోహన్ రెడ్డి నుండి గల్లీ స్థాయి అనిల్ కుమార్ యాదవ్ వరకు ఎన్నికల సంవత్సరంలో శంఖుస్థాపనలు చేస్తున్నారు**

**– నాలుగేళ్ళలో చేయని పనులకు ఇప్పుడు శంఖుస్థాపనలు ఎవరిని మభ్యపెట్టడానికి?**

**– అందుకే నెల్లూరు సిటీలో వైసీపీ ప్రభుత్వం వైఫల్యం చెందిన పనులన్నింటికీ శంఖుస్థాపన చేస్తాం**

**– రానున్న సార్వత్రిక ఎన్నికల తర్వాత పవన్ కళ్యాణ్ గారు ముఖ్యమంత్రిగా ఏర్పడబోయే ప్రజా ప్రభుత్వంలో పనులు ప్రారంభించి పూర్తి చేస్తాం**



నెల్లూరు సిటీ ( జనస్వరం ) : నియోజకవర్గంలో మినీబైపాస్ రోడ్డు మిలీనియం సబ్ స్టేషన్ ప్రక్కన సర్వేపల్లి కాలువపై 15వ డివిజన్ బాలాజీ నగర్ నుండి మినీబైపాస్ రోడ్డులను కలిపే వంతెన నిర్మాణానికి సంబంధించి జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ 2019 లో అధికారం చేపట్టిన వైసీపీ ప్రభుత్వం ప్రస్తుతం 2024 ఎన్నికల సంవత్సరంలోకి అడుగుపెట్టగానే శంఖుస్థాపనలు గుర్తుకు వచ్చాయని, రాష్ట్ర స్థాయిలో సీఎం జగన్ మోహన్ రెడ్డి ఎయిర్ పోర్టు వంటి వాటికి శంఖుస్థాపన చేస్తుంటే గల్లీ స్థాయిలో ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ లాంటి వారు పిల్ల కాలువలకు సైడు కల్వర్టుల నిర్మాణం వంటి శంఖుస్థాపనలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఎన్నికల ఏడాదిలో ప్రభుత్వం చేసే శంఖుస్థాపనలు అసలు పనులే పూర్తికావని, అవి కేవలం ప్రజలను మభ్యపెట్టడానికే అని 2018లో జగన్ మోహన్ రెడ్డి చెప్పారని గుర్తుచేసారు. అంటే ఎన్నికల ఏడాదిలో చేసే శంఖుస్థాపనలకు ఎన్నికల తర్వాత ఏర్పడే ప్రభుత్వమే బాధ్యత అని తెలిపారు. కనుక నెల్లూరు సిటీ నియోజకవర్గంలో ఇప్పటివరకు ఎటువంటి కనీస అభివృద్ధి కూడా చేయని వైసీపీ ప్రభుత్వంలో పెండింగ్ పనులన్నింటికీ విడతల వారీగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో శంఖుస్థాపనలు చేస్తామని, రానున్న సార్వత్రిక ఎన్నికల తర్వాత పవన్ కళ్యాణ్ గారు ముఖ్యమంత్రిగా ఏర్పాటు కాబడే ప్రజా ప్రభుత్వంలో ఇప్పుడు శంఖుస్థాపన చేసిన ప్రతి పనిని ఎటువంటి ఆలస్యం చేయకుండా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పుడు సర్వేపల్లి కాలువపై చేసిన శంఖుస్థాపనకు సంబంధించిన పని గత ప్రభుత్వంలో ఆగిపోయిందని, ఈ వంతెన నిర్మాణం పూర్తై ఉంటే కోవిడ్ లాక్ డౌన్ సమయంలో ప్రజలకు ఈ వంతెన ఉంటే ఎంతో ఉపయోగపడేదని, మినీబైపాస్ పై ఫ్లై ఓవర్ నిర్మాణం కోసం రోడ్డుని మూసి వేసిన సమయంలో కూడా ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ఉపయోగపడేదని, కానీ మూడేళ్ళ పాటు జలవనరుల శాఖా మంత్రిగా ఉన్న అనిల్ కుమార్ యాదవ్ ఈ పనిని పూర్తి చేయించడం పై దృష్టి పెట్టకుండా, నగరంలో మూడు కాలువలలో రివిట్మెంట్ గోడల నిర్మాణానికి దృష్టి పెట్టి బినామీ కాంట్రాక్టుల పేరుతో వందల కోట్ల రూపాయలను అక్రమ మార్గంలో కాజేయడంపై దృష్టి పెట్టారని అన్నారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే అనిల్ కుమార్ చేసిన తప్పులను రానున్న తమ ప్రభుత్వంలో తాము చేయమని, ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల్లోనే ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి ఆమోదంతో ఈ శంఖుస్థాపనకు సంబంధించిన అనుమతులు తెచ్చి ప్రజలకు ఎంతగానో ఉపయోగపడే ఈ వంతెన నిర్మాణాన్ని పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పావుజెన్ని చంద్రశేఖర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, కార్తీక్, సారథి, హేమంత్ రాయల్, షేక్ జాఫర్, కుక్కా ప్రభాకర్, జీవన్, వినయ్, వరప్రసాద్, తేజ, దువకార్, పవన్, లక్ష్మణ్, నాగరాజు, సాయి, సుజన్ సింగ్, వీరమహిళలు సృజన, ఝాన్సీ, మేరీ తదితరులు పాల్గొన్నారు.

## బొబ్బిలిలో " ఆంధ్రా జనం – పోయాం మోసం " కార్యక్రమం




**బొబ్బిలి ( జనస్వరం )** : వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా బొబ్బిలి నియోజకవర్గం ఇంచార్జ్ Dr. గిరాడ అప్పలస్వామి జనసేన ప్రజా చైతన్య యాత్ర లో భాగంగా "ఆంధ్రా జనం – పోయాం మోసం "అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. తెర్లం మండలం రంగపువలస జనసైనికులు గ్రామంలో ఇంటింటా ప్రచారం చెయ్యడం జరిగంది. అప్పలస్వామి సమక్షంలో జనసేన పార్టీని బలోపేతం చేసే దిశగా పార్టీ ని ముందుకు నడిపిస్తూ, ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి హామీ ఇస్తున్నారు. ప్రభుత్వం పై పోరాటానికి కార్యాచరణ రూపొందిస్తు ముందుకు వెళ్తున్నారు. జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## మెగా ఫ్యాన్స్ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం



**ఎమ్మిగనూరు ( జనస్వరం )** : తాలూకా అధ్యక్షులు రాహుల్ సాగర్ ఎమ్మిగనూరు తాలూకా మెగా ఫ్యాన్స్ సేవా సమితి ఆధ్వర్యంలో నేడు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నందు చికిత్స కొరకు వచ్చిన సుమారు 60 మంది గర్భిణీ స్త్రీలకు అన్నం ప్యాకెట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా తాలూకా అధ్యక్షులు రాహుల్ సాగర్ మాట్లాడుతూ మెగా ఫ్యాన్స్ సేవా సమితి ఆధ్వర్యంలో ఇప్పటినుంచి వారంలో ఒకరోజు అన్నదాన కార్యక్రమం ఉంటుందని, తమకు తోచిన విధంగా సేవా కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు. ముందు ముందు ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేస్తామని తెలియజేశారు.

## జనసేనాని నిర్ణయానికి కట్టుబడి ఉందాం : డా విశ్వక్షేణ్



**ఎచ్చర్ల ( జనస్వరం )** : పవన్ కళ్యాణ్ గారికి ఎక్కడ నెగ్గాలో, ఎక్కడ తగ్గాలో తెలుసు. అందుకే పొత్తులు కు సిద్ధపడ్డారని ఎచ్చెర్ల నియోజకవర్గ జనసేన నాయకులు, రాష్ట్ర కార్యనిర్వహణ వైస్ ప్రెసిడెంట్ డా విశ్వక్షేణ్ మీడియా కు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ వైఎస్సార్సీపీ కి ఉలికిపాటు ఎందుకు? రాజశేఖర్ రెడ్డి గారు అనుచరులు అందరూ జాయిన్ అవడం వల్ల వైఎస్సార్సీపీ పార్టీ ఏర్పడింది. వైఎస్ఆర్ పేరు లేకుండా, ఆయన పేరు తలచకుండా జగన్ సొంత పార్టీ ఎందుకు పెట్టలేదు? ఒక పార్టీ ప్రజాక్షేత్రంలో నిలదొక్కు కోవడానికి రెండు దశాబ్దాలు పడుతుంది. అందుకే పవన్ గారు పొత్తులకు మొగ్గు చూపారు. అది కుడా ప్రజల కోసమే. వైసీపీ అన్యాయమైన పాలన అంతం చేయడానికి.. 2019 కంటే మా జనసేన బలం బాగా పెరిగింది. మా ఒంటరి పోరు మీకు మేలు చేస్తుందని పొత్తులు వద్దని చెబుతున్నారు. ఒక పార్టీని ఎలా నడపాలి అని మీరు ఎలా చెబుతారు. మీకు ఉన్న హక్కు ఏమిటి.. మీలాగా బీజేపీతో దొంగ పొత్తు కోసం పాటు పడలేదే? ఉత్తరాంధ్రలో మొత్తం 34 చోట్లా వైఎస్సార్సీపీకి డిపాజిట్లు కూడా రావు.. ఆ స్థాయిలో ఆ పార్టీ తప్పులు చేసింది. ప్రజలందరితో మాకు పొత్తు వుంది. జన సైనికుల లక్ష్యం ప్రజా సంక్షేమం. అధికారం కాదని అందుకే పవన్ కళ్యాణ్ గారి నిర్ణయాన్ని గౌరవిద్దామని అన్నారు.

## కుక్కల స్వైర విహారం, చర్యలు తీసుకోవాలని డిమాండ్

**కదిరి ( జనస్వరం )** : నిజాం వలి కాలనీలో ఇర్ఫాన్ 7 సంవత్సరాల బాలుడిపై కుక్క దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. ఆ బాలుడు ప్రాణాపాయ స్థితిలో మెరుగైన వైద్యం కోసం అనంతపురం సవేరా హాస్పిటల్ నందు వైద్యం తీసుకోవడం జరుగుతోంది. బాలునిపై కుక్కల దాడికి ప్రధాన కారణం అధికార పార్టీ నాయకుల మరియు మునిసిపల్ అధికారుల నిర్లక్ష్యమే ఇందుకు ప్రధాన కారణమని జనసేన నాయకులు అన్నారు. కదిరి పట్టణంలో ఏ వీధిలో చూసిన ఏ రోడ్డుపై చూసినా కుక్కలు గుంపులు గుంపులుగా ఉండటం వల్ల స్థానిక ప్రజలు, పిల్లలు, వృద్ధులు బయటకు రావాలంటేనే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బయటకు రావాల్సిన పరిస్థితి ఏర్పడింది అని తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ బాలునికి మెరుగైన వైద్యానికి అయ్యే పూర్తి ఖర్చు మొత్తం ప్రభుత్వమే భరించి ఆ కుటుంబ సభ్యులకు అండగా నిలవాలని భవిష్యత్తులో ఇటువంటి హృదయవిచారకరమైన సంఘటనలు పునరావృత్తం కాకుండా సత్వరమే కుక్కల బెడద నుంచి కదిరి పట్టణ వాసులకు విముక్తి కలిగించాలని కదిరి జన సేన పార్టీ, కదిరి బీజేపీ పార్టీ తరపున మునిసిపల్ కమిషనర్ గారికి వినతి పత్రం అందించడం జరిగింది. మునిసిపల్ కమీషనర్ గారు స్పందిస్తూ " ఇటువంటి ఘటన జరగడం చాలా బాధాకరం ఆ బాలునికి ప్రభుత్వం తరపున అండగా ఉంటామని ఆ బాలుని వైద్యం కోసం అయ్యే ఖర్చు మొత్తం ప్రభుత్వమే చూసుకుంటుందని అదే విధంగా కదిరి పట్టణంలో ఉన్న కుక్కల్ని పట్టడం కోసం ఒక ప్రత్యేక బృందాన్ని రప్పించి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ కుటాల, చలపతి, వానిల్లి అంజిబాబు, 36 వార్డ్ ఇంచార్జీ హరి బాబు, బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షులు నందిశెట్టి బాబు, తలుపుల గంగాధర్, మైనొద్దిన్, హరి వాల్మీకి, గోవర్ధన్, చలపతి, జనార్ధన్, ఇలియాస్ తదితరులు పాల్గొన్నారు.



## జయరాం రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా సాగుతున్న ఇంటింటా జనసేన



అనంతపురం ( జనస్వరం ) : జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి ఆధ్వర్యంలో రాణి నగర్ లో రాములు గుడి వీధి, బ్రహ్మంగారి గుడి వీధి నందు అనంతపురం నియోజకవర్గ ప్రజలతో మమేకమై జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఏ ఆశయ సాధన కోసమైతే జనసేన పార్టీని స్థాపించారో ఆ ఆశయాలను వివరిస్తూ స్థానిక ప్రజలతో మమేకమై స్థానిక సమస్యలు తెలుసుకొని జనసేన పార్టీ ఆవశ్యకతను, క్రియాశీలక సభ్యత్వ ఆవశ్యకతను తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి, దేవరాయల విజయ్, భవాని నగర్ మంజునాథ్, కిరణ్, కుమార్, వెంకటరమణ ప్రసాద్ బాల కార్తీక్, ఇమ్రాన్, సాయి, ప్రవీణ్ కుమార్, రషీద్, నారాయణ నాయక్, హేమంత్ నాయక్, కళ్యాణ్, కర్ణ, ప్రసన్న నాయక్, రాజు, మహేష్ కుమార్, ప్రవీణ్ కుమార్, వెంకటకృష్ణ, ప్రణీత్ కుమార్, మహేశ్వర్ రెడ్డి ఈశ్వరయ్య, ఓబులేసు మరియు జనసేన నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణాన్ని అడ్డుకోండి : నెల్లూరు జనసేన నాయకులు



**నెల్లూరు ( జనస్వరం )** : జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ జిల్లా ఉపాధ్యక్షులు సుధీర్ బద్దిపూడి తమ కార్యవర్గంతో ఎమ్మార్వో గారికి మైనింగ్ డిపార్ట్మెంట్ కి మరియు జలవనరుల శాఖ ఎస్సీ గారికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కోవూరు నియోజకవర్గంలో ఒక వైపు నుంచి గ్రావెలు మరోవైపు నుంచి ఇసుక అక్రమంగా కిలోమీటర్ల మేర 30 అడుగులలో పైబడి అక్రమంగా కోట్లాది రూపాయల సంపద అక్రమ రవాణా జరుగుతుంది. రానున్న తర్వాత ఒక గంపడు గ్రావెల్ ఇసుక దొరికే పరిస్థితి ఉండదు ఏమో అనిపిస్తుంది. వైసీపీ నాయకులకు తల్గొగ్గి పనిచేస్తున్న అధికారులు అందరికీ ఒకటే చెబుతున్నా ఈ ప్రభుత్వం ఎనిమిది నెలలకు మించి నిలబడదు రానున్న ప్రభుత్వాలకి మీరు సమాధానం చెప్పవలసి వస్తుంది. వారి అక్రమ సంపాదనకు మీరు సాక్షులుగా నిలవద్దు. ఈ రోజు ఉదయం జమ్మిపాలెం వద్ద అధికారులు తనిఖీ చేసే గంట వదిలేసి యదేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా కొనసాగుతుంది. ఈ విషయమై జల వనరుల శాఖ ఎస్సీ గారిని ఎమ్మార్వో గారిని మరియు మైనింగ్ డిపార్ట్మెంట్ ని సంప్రదించడం జరిగింది. ఒకసారి ఆ ప్రాంతాన్ని సందర్శించి ఇది ప్రజా ఉపయోగాలు కోసం సేకరించినదా లేదా అక్రమంగా తరలిపోతుందా విచారణ చేపట్టి దోషం శిక్షించాల్సిన పరిస్థితి ఉందని తెలియజేశారు. సరైనా అనుమతులు చూపకుండా జగన్ ఇళ్లకు తోలుతున్నామని చెప్పినా..ఆయా ప్రదేశాల్లో ఇసుక అవసరత లేకపోయినప్పటికీ రోజూ లెక్క లేనన్ని ట్రాక్టర్ల తో అక్రమ రవాణా వలన స్థానికులకు ఇసుక గ్రావెల్ అందని పరిస్థితి. సామాన్యుడు ఇల్లు కట్టుకోవాలన్నా వాళ్ళు అవసరాలకి గ్రావెల్ ఇసుక దొరికే పరిస్థితి లేదు. మాఫియా మహమ్మారిని వీలైనంత త్వరగా కట్టడి చేయాలి లేనియెడల జనసేన పార్టీ తరపున ఆందోళన చేపట్టి కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం కాకుండా చూడటమే కాకుండా రేపు మాపు వచ్చే వరదల నుంచి కూడా గ్రామాల కాపాడాల్సిన అవసరతను తెలుపుతూ అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, ఉపాధ్యక్షులు సుధీర్ బద్దిపూడి, జిల్లా కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, సిటీ కార్యదర్శి హేమచంద్ర యాదవ్, సిటీ నాయకులు షాజహాన్ తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ ను గెలిపించాలని కోరిన వినుతా కోట



**శ్రీకాళహస్తి ( జనస్వరం )** : 55 వ రోజు KNOW MY CONSTITUENCY కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గం జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా బి. పి. అగ్రహారం కాలనిలో పర్యటించి గడప గడపకి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకోవడం జరిగింది. రానున్న ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ గారిని ఆశీర్వదించాలని ప్రజలను కోరడం జరిగింది. ఈ ప్రభుత్వంలో నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి సామాన్యులు ఇబ్బంది పడుతున్నట్టు కరెంట్, గ్యాస్ ధరలు పెంచడం వల్ల ఇబ్బంది పడుతున్నామని, సంక్షేమ పథకాలు కొద్ది మందికి పరిమితం చేసి, అర్హత ఉన్న పేద వారికి చాలా మందికి అందడం లేదని ప్రజలు తెలియజేశారు. పవన్ కళ్యాణ్ గారి నాయకత్వంలో యువతకి, పేద ప్రజలకు మంచి జరుగుతుందని , రానున్న ఎన్నికల్లో వైసీపీ అరాచకానికి చరమగీతం పాడాలని ప్రజలను కోరడం జరిగింది.

# వంగ లక్ష్మణ్ గౌడ్ ఆధ్వర్యంలో 46వ రోజు పాదయాత్ర



**నాగర్ కర్నూలు ( జనస్వరం )** : నాగర్ కర్నూల్ మండలం, కుమ్మెర గ్రామంలో వంగ లక్ష్మణ్ గౌడ్ నియోజకవర్గ నాయకులతో కలిసి గ్రామంలో పాదయాత్ర చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ 40 సంవత్సరాలుగా ఒక వర్గ పాలనలో నలిగిపోతున్న నాగర్ కర్నూల్ నియోజకవర్గ ప్రజలకు రేపు జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఒక వర్గ పాలనకు స్వస్తి పలకాలని చెప్పి పిలుపునిచ్చారు.. నియోజకవర్గంలోని ఏ గ్రామానికి వెళ్ళినా కూడా అధికార పార్టీ నాయకులు చేస్తున్న ఆగడాలకు, నమ్మిచ్చి ఓటేసిన పాపానికి ప్రజలు బలవుతున్నారన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించటానికి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు 9 సంవత్సరాల నుంచి ఎక్కడలేని విధంగా అభివృద్ధి చేసినం అని మాయ మాటలు చెప్పి, ఇప్పటికీ కూడా ఇంకా అధికార పార్టీ మాయ మాటలతో వారి పబ్బం గడుపుతున్నారు,,అంటే,,, ప్రజలు అన్ని గమనిస్తున్నారు. కచ్చితంగా వచ్చే ఎన్నికల్లో ప్రజలు మీకు తగిన బుద్ధి చెప్తారు అని మర్చిపోకండన్నారు. బీరు, బిర్యానికి ఆశపడి కోటర్ కి ఆశపడే రోజులు అయిపోయినయి గుర్తుపెట్టుకోండి. వచ్చేది కొత్త తరం పాలన మారితే తప్ప మా బిడ్డల భవిష్యత్తు మారదని ప్రజలు భావిస్తున్నారు. కుమ్మెర గ్రామ భు నిర్వాసితులకు అండగా ఉంటామన్నారు. కుమ్మెర గ్రామానికి పాలమూరు రంగారెడ్డి వట్టెం రిజర్వాయర్ పేరుతో, భూములు కోల్పోయిన రైతులకు తక్కువ పారితోషికం ఇచ్చి, పబ్బం గడిపిన అధికార పార్టీ నాయకుల వైనం. నిర్వాసితులకు అండగా జనసేన పార్టీ తోడుగా ఉంటుందని తెలియజేయడం జరిగింది. కచ్చితంగా నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో SC, BC, ST, మైనారిటీలు బహుజన రాజ్యాధికారం సాధించే దిశగా అడుగులు ముందుకు వేయటం ఖాయం.! వచ్చే ఎన్నికల్లో గాజు గ్లాసు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించగలరని మనస్ఫూర్తిగా కోరుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ నియోజకవర్గ నాయకులు గోపాన్ కుర్మన్న, మహేష్ గౌడ్, ఆరిఫ్, విజయ్ భాస్కర్ గౌడ్, సూర్య, నరసింహా, భాస్కర్, పూస శివ, సందీప్, శివ కుమార్, నాగరాజు, సంజెయ్, సాంబ శివుడు, మహేష్, సొంటి శ్రీశైలం, శివ, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ హైకోర్టు జీవో నెం.1ని కొట్టివేయడం అభినందకరమైన విషయం



**పార్వతీపురం ( జనస్వరం )** : రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ప్రతిపక్షాల పైన కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి. ప్రతిపక్షాల గొంతు నొక్కే విధంగా రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన జీవో నెంబర్ ఒకటిని ఏపీ హైకోర్టు రద్దు చేయడం చాలా అభినందకరమైన విషయమనికొరుతూ ఈ సందర్భంగా ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా, పాలకొండ నియోజక వర్గం, వీరఘట్టం మండల కేంద్రంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో పత్రిక విలేకరుల సమావేశం వీరఘట్టం మండల కేంద్రంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి *జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ వాలంటీర్ మత్స.పుండరీకం బి.పి. నాయుడు, జనసేన జాని లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మునుపెన్నడు లేని విధంగా ఈరోజు జీవో నెంబర్ ఒకటి తెచ్చి ప్రతిపక్షాల గొంతు నొక్కే విధంగా కక్ష సాధింపు చర్యలు పూనుకోవడం అన్యాయమని అలాగే ఇలాంటి సందర్భంలో ప్రాథమిక హక్కులకు భంగం కలిగే విధంగా జీవో నెంబర్ తేవడం చాలా అన్యాయమని ఇలాంటి సందర్భంలో ఈరోజు రాష్ట్రంలో సభలు, రోడ్ షోలు, ర్యాలీలపై ఆంక్షలు విధిస్తూ జీవో నెం.1ను తీసుకు రావడం చాలా అన్యాయమన ఈ దీనిపైన జనసేన పార్టీ తో పాటు, వివిధ ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో పెద్ద పోరాటాలు జరిగిన నేపథ్యంలో ఈరోజు జీవో నెంబర్ ఒకటిని రద్దు చేసే విధంగా ఏపీ హైకోర్టు తీర్పు ఇవ్వడం చాలా శుభపరిణామని అన్నారు. కావున ఇప్పటికైనా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులు, కార్మికులు, వ్యవసాయ కూలీలు, రైతుల సమస్యలు పరిష్కరించాలి తప్ప ఇలా జీవోలు మీద జీవోలు తెచ్చి వివిధ వర్గాల ప్రజల పైన రాష్ట్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి. ప్రజాస్వామ్యాన్ని కాపాడే దిశగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయుచున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కర్ణేన సాయి, పవన్, ప్రణీత లు పాల్గొన్నారు.

# క్షేత్ర స్థాయిలో బలోపేతం చేస్తూ జనసేనానికి అండగా ఉందాం



**సర్వేపల్లి ( జనస్వరం )** : నియోజకవర్గంలోని సర్వేపల్లి గ్రామంలో ఉన్న జనసేన పార్టీ కార్యాలయం నందు శనివారం విలేకరుల సమావేశం నిర్వహించిన సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు. బొబ్బేపల్లి సురేష్ నాయుడు మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారు రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రజాప్రయోజనాలు దృష్ట్యా ఆయన రాజకీయ షణ్ముఖ వ్యూహంలో అడుగులు వేస్తున్నారని అన్నారు. ఆయన మాటని సిరసావహిస్తూ సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఆయన అడుగుజాడల్లో నడుస్తామని, ఆయన ఏ నిర్ణయం తీసుకున్న ఆ నిర్ణయానికి కట్టుబడి ఉంటామని అన్నారు. క్రమశిక్షణతో పార్టీని బలోపేతం చేసే దానికి మా వంతు మేం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పినిశెట్టి మల్లికార్జున్, శ్రీహరి, నవీన్, రహీం, అక్బర్, చిన్నా, రహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో భూదందాలు అరికట్టాలి : డా. యుగంధర్ పొన్న



**కార్వేటి నగరం ( జనస్వరం )** : 2019 వైసిపి ప్రభుత్వం ఏర్పాటైనప్పటినుండి ఇప్పటివరకు నియోజకవర్గంలో భూ దందాలు, భూ అక్రమణలు నిరాటంకంగా కొనసాగుతూనే ఉన్నాయనీ జనసేన పార్టీ గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ యుగంధర్ పొన్న తెలిపారు. మండలంలో ఇలాంటి సమస్యలు పునరావృతం అవుతూనే ఉన్నాయనీ మండల డిప్యూటీ తాసిల్దార్ కోమలకు వినతి పత్ర సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత కొంతకాలంగా గొడుగు చింత పంచాయతీ తార్లబైలు సరిహద్దు ప్రాంతాల్లో విచ్చలవిడిగా ప్రభుత్వ భూములు ఆక్రమించుకుంటున్నారనీ, వీటిని అడ్డు కట్ట వెయ్యకపోతే భవిష్యత్తులో భూమిలేని నిరుపేదలకు సహాయం చేయటానికి ఒక సెంటు భూమి కూడా దొరకదనీ లేఖలో పొందుపరచారు. మండలంలో భూదందాలు అరికట్టాలనీ, ప్రభుత్వభూమిని అక్రక్రమించేవారు శాపగ్రస్తులనీ భూ ఆ క్ర మ ణ దా రు ల పై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరుపేదలకు మిగులు భూమి లేకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. తార్ల బైలు ప్రాంతాన్ని సందర్శించి భూ అక్రమణ చేసే వారి మీద కఠినాతి కఠినమైన చర్యలు రెవిన్యూ చట్టపరిధిలో తీసుకొని ప్రభుత్వ భూములను కాపాడవలసిందిగా మండల తహశీల్దార్ ను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు సతీష్, జిల్లా సంయుక్త కార్యదర్శి కోలార్ వెంకటేష్, సీనియర్ నాయకులు శేఖర్ , కార్వేటినగరం మండలం ఉపాధ్యక్షులు విజయ్ పాల్గొన్నారు.

## పొత్తులపై పవన్ మాట్లాడితే వైసీపీకి తడిచిపోతున్నాయి : మైఫోర్స్ మహేష్

**మదనపల్లి ( జనస్వరం )** : పొత్తులపై పవన్ కళ్యాణ్ మాట్లాడితే వైసిపి వాళ్ళుకు తడిచిపోతున్నాయని జనసేన పార్టీ రాయల దక్షిణ కోస్తా సంయుక్త పార్లమెంటరీ సమన్వయ కర్త మైఫోర్స్ మహేష్ ఎద్దేవా చేశారు. శనివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వైసిపి ప్రభుత్వం తీరుపై విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా మైఫోర్స్ మహేష్ తనదైన శైలిలో వైసిపి ఎమ్మెల్యేలు, మంత్రులపై సెటైర్లు వేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పట్టిన వైసిపి అనే దారిద్ర్యాన్ని ఇంటికి పంపడానికి కల్యాణ్ కంకణం కట్టుకున్నారని అన్నారు. వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దింపడమే లక్ష్యంగా పవన్ కళ్యాణ్ ముందుకు వెళ్తున్నారని అన్నారు. వైసిపి ప్రభుత్వాన్ని గద్దె నింపడానికి ఎవరితో పొత్తు పెట్టుకోవాలో తనకు తెలుసుకున్నారు. బిజెపి, టిడిపి, జనసేన పార్టీలు కలిసి పోటీ చేస్తాయనే విషయాన్ని స్పష్టంగా పవన్ కళ్యాణ్ ప్రకటించడంతో దిక్కు తోచని వైసిపి అదిష్టనం మంత్రులు, ఎమ్మెల్యేల చేత మాట్లడిస్తోందన్నారు. పొత్తులపై పవన్ కళ్యాణ్ మాట్లాడితే మంత్రులు రోజా, అమరనాథ్, అంబటి ఏదో మాట్లాడి సిఎం జగన్మోహన్ రెడ్డి మెప్పు కోసం ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. పవన్ కళ్యాణ్ పొత్తు అంటే వైసిపి వారికి తడిచిపోతున్నాయని దీంతో




దిక్కుతోచక అవాకులు, చెవాకులు మాట్లడుతున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రాని పట్టిన దారిద్ర్యాన్ని వదిలించి, మరో సారి పట్టకుండా చూసుకొనే భద్యాత జనసేన పార్టీ చూసుకుంటుందన్నారు. మరో ఆరు నెలలే వైసిపి పాలన వుంటుందని తరువాత వైసిపి ముఖ్యమంత్రి ఇక జన్మలో కాలేరని అన్నారు. జనసేన పార్టీ ఎవరితో పొత్తు పెట్టుకున్న ప్రజల కోసమే అని, ఎవరినో ఉద్ధరించడానికి కాదని వివరించారు. కొంత మంది అధికారులు సైతం తమ తీరు మార్చుకోవాలని, ప్రజల కోసం పని చేయాలని సూచించారు. ఈ సమావేశంలో మల్లిక, శోబ, సునీత, గంగాదర్, శ్రీనాథ్, నాగేంద్ర, నరేష్, సోను, హర్ష, నికేష్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సమస్యలపై ఆరా తీసిన పంతం నానాజీ



**కాకినాడ ( జనస్వరం )** : కరప మండలం చిన కొత్తూరు గ్రామంలో గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు అల్లు గంగాద్రి ఆధ్వర్యంలో జనం కోసం పవన్ – పవన్ కోసం మనం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి పాదయాత్ర చేస్తూ సమస్యలు తెలుసుకుంటూ ఉన్న జనసేన పార్టీ PAC సభ్యులు, కాకినాడ రూరల్ ఇంచార్జ్ పంతం నానాజీ. గ్రామంలో పర్యటన చేస్తున్న నానాజీగారికి మంచి నీరు సరైన సమయానికి రావడం లేదని, అధికారులకి చెప్పిన పట్టించుకోవడం లేదని, డ్రైనేజీ లు లేవని, వీధి దీపాలు సరిగా వెలగడం లేదని, తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన నాయకులు అల్లు గంగాద్రి,చింత వెంకట్, బండారు మణికంఠ, రెడ్డి రాజు, సంజయ్, గోపి , బోగి బోగిరెడ్డి కొండబాబు, బండారు మురళి, గంగాధర్, యాళ్ల పండు, వెంకటేశ్వర్లు, రమణ, శిరంగు శ్రీనివాస్, తాటికాయల వీరబాబు, కరెడ్ల గోవింద్, రెడ్డిపల్లి కిషోర్ తదితరులు పాల్గొన్నారు

## మదమెక్కి నోరు హద్దు అదుపు లేకుండా మాట్లాడితే చూస్తూ ఊరుకోం : జయరాం రెడ్డి

**అనంతపురం ( జనస్వరం )** : జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారు ఏ నిర్ణయం తీసుకున్నా.... మీ నిర్ణయాన్ని గౌరవిస్తాం, మీ వెనకే మీ అడుగుజాడల్లో నడుస్తామని అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు లాయర్ జయరాం అన్నారు. అకాల వర్షాలకు రాష్ట్రవ్యాప్తంగా రైతులంతా పూర్తిగా నష్టపోయారు, వైసిపి ప్రభుత్వం రైతుల్ని ఆదుకోవడంలో పూర్తిగా విఫలమైంది. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారు రైతుల్ని రాజమండ్రి పరిసర ప్రాంతాల్లో పరామర్శించారు రైతులు తమ కష్టాల్ని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారికి తెలియజేశారు. దీన్ని ఓర్చుకోలేక కొంతమంది వైసిపి మంత్రులు అంబటి రాంబాబు, గుడివాడ అమర్నాథ్, జోగి రమేష్ లాంటివారు పవన్ కళ్యాణ్ గారిని వ్యక్తిగతంగా విమర్శిస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారు. కొంతమంది వైసిపి నీలి కాపులు పేర్నేని నాని లాంటివారు జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గురించి విమర్శించడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినంక ఈ నాలుగేళ్ల కాలంలో రాష్ట్రం పూర్తిగా అంధకారంలోకి వెళ్లిపోయింది. సీఎం జగన్ రెడ్డి గారు వ్యక్తిగత కక్ష సాధింపు చర్యలకు దిగుతూ, రాష్ట్రవ్యాప్తంగా దౌర్జన్యాలు, దాస్టికాలు పెరిగిపోయాయి, రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించి పోయాయి. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినంక నాయకులు కేవలం దాచుకోవడం దోచుకోవడం తప్ప రాష్ట్ర ప్రజలకు వనకూరిందేమీ లేదు. వైసీపీ ప్రభుత్వం మరల అధికారంలోకి వస్తే రాష్ట్రంలో ప్రజలు బతికే పరిస్థితులు లేవు కాబట్టి, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారు ప్రతిపక్షాలను కలుపుకొని వ్యతిరేకత ఓటు చీలకుండా ముందుకు



వెళ్లాలని తీసుకున్న నిర్ణయాన్ని మేమందరు స్వాగతిస్తున్నాం. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారు ఏ నిర్ణయం తీసుకున్న, తన ఆసియా సాధన కోసం ముందుకు వెళ్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారికి, జనసేన పార్టీకి ఎవరైతే సూచనలు సలహాలు ఇస్తున్నారో... మీకు చాతనైతే దమ్ము ధైర్యం ఉంటే జనసేన పార్టీలోకి వచ్చి జనసేన పార్టీ మనుగడు కోసం పని చేయండి, బయటనుంచి ఉచిత సలహాలు ఇవ్వద్దని ఈ సందర్భంగా తెలియజేస్తున్నామని అన్నారు. జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ గారి కుటుంబ వ్యక్తిగత విషయాలు మాట్లాడుతున్న గుడివాడ అమర్నాథ్ లాంటి వారి అందరికీ ఇదే హెచ్చరిక పాదరక్షకులే కాదు, బూట్లు, పరకలతో కొట్టడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలియజేస్తున్నాం. అధికార మదమెక్కి నోరు అద్దూ అదుపు లేకుండా మాట్లాడితే చూస్తూ ఊరుకోం పని హెచ్చరిస్తున్నామని అన్నారు.

## ఆమదాలవలస జనసేన ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

**ఆముదాలవలస ( జనస్వరం )** : జనసేన పార్టీ అధ్వర్యంలో అంబేద్కర్ గారి వారసుల చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆమదాలవలస నియోజకవర్గం ఇంచార్జ్ పేడాడ రామ్మోహన్ మరియు శ్రీకాకుళం జిల్లా నాయకులు పాత్రుని పాపారావు విచ్చేసి చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. అతిథిగా సరుబుజ్జిలి మండల అధ్యక్షులు పైడి మురళి మోహన్ పాల్గోన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ నాయకులు సిర్లాపు గణేష్, బాగాధి ఫణి కుమార్, సింహాచలం, హనుమంతు అనుష్ కుమార్, అశోక్, గంగు కోటేష్, ధనుంజయ రావు, రాజశేఖర్, శ్రీనివాస్, అప్పలరాజు, రాంబాబు, రాజు, జనసైనికులు పాల్గొన్నారు.




## బెట్టింగ్ అనిల్ కుమార్ యాదవ్ రౌడీ పనులు మానుకోవాలి : నెల్లూరు జనసేన నాయకులు

నెల్లూరు ( జనస్వరం ) : నెల్లూరు సిటీ నియోజకవర్గ జనసేన పార్టీ ముఖ్య నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి గారిపై వైసీపీ రౌడీ మూకల దాడిని ఖండిస్తూ జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు గారి ఆదేశాల మేరకు నెల్లూరు సిటీ జనసేన పార్టీ కార్యాలయంలో నేడు జిల్లా చిరంజీవి యువత సీనియర్ నాయకులు ఏటూరి రవి, కారంపూడి కృష్ణారెడ్డి, జిల్లా అధ్యక్షులు మార్కెట్ సురేష్, పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ జిల్లా అధ్యక్షులు హరిరెడ్డి, జనసేన పార్టీ ఆత్మకూరు ఇన్ ఛార్జ్ నలిశెట్టి శ్రీధర్, సర్వేపల్లి నాయకులు బొబ్బేపల్లి సురేష్ నాయుడు ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెల్లూరు సిటీలో కనీస అభివృద్ధిని కూడా చేయలేక నియోజకవర్గాన్ని గాలికి వదిలేసిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ తన వైఫల్యాలను, చేతగానితాన్ని ప్రశ్నించిన వారిపై భౌతిక దాడులకు రౌడీ మూకలను ఉసిగొల్పడం సిగ్గు మాలిన చర్య అని అన్నారు. ఎమ్మెల్యే అనిల్ కు నిబద్ధత ఉంటే తాము ప్రశ్నించే అంశాల పనుల ప్రారంభానికి పూనుకోవాలి కానీ ఇలా పిరికిపందలా పిచ్చి పనులు చేయకూడదని అన్నారు. పవన్ కళ్యాణ్ గారి సూచనల మేరకు తాము ఆవేశాన్ని అణచుకుంటూ శాంతియుతంగా కార్యక్రమాలు చేస్తున్నామని, కానీ కేతంరెడ్డి వినోద్ రెడ్డి గారిపై నిన్న వైసీపీ రౌడీ మూకల దాడి జరిగిన వెంటనే తమ ప్రతిస్పందన ఎలా ఉందో జిల్లా మొత్తం ప్రజలు చూశారని, ఇది శాంపిల్ మాత్రమే అని, మరోసారి ఇటువంటి పిచ్చి పిరికిపంద చర్యలకు పాల్పడితే ఇంతకు వంద రెట్ల ప్రతిస్పందన చూడాల్సి వస్తుందని హెచ్చరించారు. బెట్టింగ్ వంటి



అంశాల్లో ఆరితేరిన ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ కి అంత ప్రిస్టేజీ ఉంటే నగర అభివృద్ధి మీద ఆ ప్రిస్టేజీని చూపాలి కానీ, ఇలాంటి పనికిమాలిన పనుల మీద కాదని అన్నారు. ఎంతో ప్రశాంతమైన రాజకీయాలకు పేరు గాంచిన నెల్లూరు జిల్లాలో రౌడీ మూకలతో అల్లర్లు చేయిస్తున్న ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ వ్యవహారం చూస్తుంటే ఎంత అభద్రతాభావంలో కొట్టుమిట్టాడుతున్నారో తెలుస్తోందని, మరొక్కసారి మా నాయకులపై దాడులు చేయాలనే ఆలోచన వచ్చినా సరే తీవ్ర పరిణామాలను ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

## సంపర గ్రామంలో జనసేన ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం

**అనపర్తి ( జనస్వరం )** : పెదపూడి మండలం సంపర గ్రామంలో మండల అధ్యక్షులు నాగిరెడ్డి వీరాస్వామి ఆ ధ్వ ర్యం లో మెగా ఉచిత వైద్య



శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్య అతిథిగా నియోజకవర్గ ఇన్చార్జి మర్రెడ్డి శ్రీనివాస్ రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారి స్ఫూర్తితో మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్త రావాడ నాగు, ఆ గ్రామ జనసేన ఎంపీటీసీ, సీతారాం, సుంకర బుజ్జి తదితరులు పాల్గొన్నారు.